నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం | ఫిబ్రవరి 24, 2024 | www.navatelangana.com

'జ్యోతిరావు,సావిత్రిబాయి విగ్రహాల కూల్చివేత బాధాకరం'

నవతెలంగాణ-మిర్యాలగూడ

మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం కోటపెల్లి మండలం సిరువంచ-చతిస్గడ్ జాతీయ రహదారి పక్కన ఉన్న బోరంపెల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే- తల్లి సావిత్రిబాయి పూలే మహానీయుల విగ్రహాలను ధ్వంసం చేయడం బాధాకరమని, దుడంగుడుని వెంటనే శిక్షించాలని విద్యుత్తు బిసి ఉద్యోగులు మారం శ్రీనివాస్, పెరికేటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, తల్లి సావిత్రిబాయి పూలే ప్రజలకు అక్షరాన్ని, విద్య రూపంలో నేర్పిన మహానుభావుల విగ్రహాలను ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చు రామచందర్, పెద్దోజు నరసింహాచారి, తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై పోలీసుల ఉక్కు పాదం

ఎస్సై రంగారెడ్డి ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు

నవతెలంగాణ-మర్రిగూడ

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. శుక్రవారం మర్రిగూడ గ్రామానికి చెందిన ఈద అనూష తన ఇంట్లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నదనే పూర్తి సమాచారంతో ఎస్సై కే. రంగారెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 10 కే ఎఫ్ లైట్ బీర్లు,3 ఐ బీ ఫుల్ బాటిల్స్ స్వాధీనం చేసుకొని అనూష పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై కే రంగారెడ్డి తెలిపారు.ప్రభుత్వ నిబంధనలు వ్యతిరేకంగా ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందజేయాలని, సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి,సిబ్బంది శంకర్ రెడ్డి,సైదులు,రమేష్ వహీద్,శ్రీనివాస్,పాల్గొన్నారు.

రివర్ కే రిఫర్



- స్టంట్ల పేరిట దోపిడీ..!!
- నీరసం ఉన్నా, గ్యాస్ ప్రాబ్లం ఉన్నా స్టంట్లే
- ఐసీయూలో ఉంచి లక్షలు వసూలు
- డాక్టర్లతో టయప్ అయిన రివర్ హాస్పిటల్
- మిర్యాలగూడలో వైద్యం మాఫియా

మిర్యాలగూడలో వైద్యం, మెడికల్ మాఫియా జోరుగా సాగుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడలో వైద్య పరంగా అదే స్థాయిలో అభివృద్ధి జరిగింది. అన్ని రకాల ఆస్పత్రులతోపాటు కార్పొరేట్ ఆసుపత్రులు కూడా ఇక్కడ నెలకొల్పి వైద్య సేవలు అందిస్తున్నారు. వైద్య సేవలకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికీ అత్యవసర పరిస్థితిలో వైద్యాన్ని ఆసరాగా చేసుకుని లక్షల్లో ఆర్జిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాడమాడుతున్నారు. ఆర్ఎంపీ నుంచి మొదలుకొని ఎంబిబిఎస్ డాక్టర్ వరకు ప్రైవేట్ ఆస్పత్రులతో లింకప్ అయి రోగులను రిఫర్ చేస్తూ అందిన కాడికి దండుకొని వచ్చిన దాంట్లో కమిషన్ రూపంలో పుచ్చుకుంటూ దర్జాగా దందా సాగిస్తున్నారు.

నవతెలంగాణ -మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో వాళ్ల తమ వద్దకు వచ్చిన రోగులను గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని సాకులు చెప్పి రివర్ ఆస్పత్రికి రిఫర్ చేస్తున్నారు. ఆస్పత్రికి వచ్చిన ప్రతి రోగికి వాల్స్ పూడుకుపోయాయని స్టంట్ వేయాలని ఐసీయూలో ఉంచి లక్షలు వసూలు చేస్తున్నారు. ఒకటి రెండు రోజులు ఆస్పత్రి ఉంచుకొని స్టంట్ వేసినట్లు చెప్పి రోగులనుండి లక్షలు ముక్కుపిండి వసూలు చేస్తూ వైద్యం మాఫియాకు తెరలేపారు. ఇలా ప్రతిరోజు రివర్ ఆస్పత్రిలో ఇద్దరి నుంచి ముగ్గురికి స్టంట్ వేసినట్లు చూపుతూ లక్షల వసూలు చేస్తున్నారు. ఇదంతా వైద్యాధికారుల కనుసన్నులోనే జరుగుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం కొసమెరుపు

రోగి ఫిర్యాదుతో వెలుగులోకి

తాజాగా మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామానికి చెందిన మిట్టగడుపుల ప్రవీణ్ కుమార్ గతేడాది మే నెలలో ఒళ్ళ నొప్పులతో బాధపడుతూ మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకున్నాడు. ఆర్ఎంపి బంటు మీనయ్య సూచన మేరకు రివర్ ఆస్పత్రికి వెళ్ళగా వాల్స్ పూడకపోయాయని స్టంట్ వేయాలని వైద్యులు సూచించారు. మొత్తం నాలుగు వాల్వకు స్టంట్ వేసినందుకు ఇతర ఖర్చులు కలుపుకొని 3.40 లక్షల బిల్లు అతని నుంచి వసూలు చేశారు కొన్ని నెలల అనంతరం మళ్లీ నొప్పులతో ఇబ్బందులు పడుతూ హైదరాబాద్, ఖమ్మంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్య పరీక్షలు చేయించగా సక్రమంగా ఉన్న మూడు వాల్స్ కు స్టంట్స్ వేసి పూడుకుపోయిన వాల్వకు స్టంట్ వేయలేదని నివేదిక వచ్చినట్లు చెప్పారు దీనిపై రివర్ ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని గురువారం డీఎంహెచ్ఓ కు, డిప్యూటీ డిఎంహెచ్వో కు ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశాడు. దీంతో ఆస్పత్రి నిర్వాకం వెలుగులోకి వచ్చింది. గతంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఓ ఇద్దరు గ్యాస్ ప్రాబ్లం తో ఆస్పత్రికి వస్తే స్టంట్ వేయకుండానే వేసినట్లు బిల్లు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వైద్య శాఖలో పనిచేసే ఓ ఉద్యోగికి కూడా స్టంట్ వేసి లక్షలు వసూలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో నుంచి వచ్చే రోగుల ఆసుపత్రి సిబ్బంది లేని రోగం ఉన్నట్లు సృష్టించి స్టంట్ లు వేసినట్లు చెప్పి వారి వద్ద నుంచి లక్షలు వసూలు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

పట్టించుకోని వైద్యాధికారులు

మిర్యాలగూడ లో వైద్యం మాఫీ జరుగుతున్నప్పటికీ వైద్యాధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణ బలంగా వినిపిస్తున్నాయి. స్టంట్ ల పేరిట వైద్యం మాఫీయా చేస్తున్న ఆస్పత్రి యాజమాన్యానికి ప్రభుత్వ వైద్య అధికారులు వత్తాసు పలుకుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్దకు వచ్చే రోగులను కూడా ప్రభుత్వ వైద్యులు నేరుగా ఆ ఆస్పత్రికి రిఫర్ చేసి కమిషన్లు పుచ్చుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. బహిరంగంగానే వైద్య మాఫియా సాగిస్తున్న ఆస్పత్రి పై వైద్యాధికారులు దృష్టి పెట్టకపోవడం అనుమానాలు కలిగిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్యాధికారులను దృష్టి సారించి వైద్య మాఫియాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

సంజాయిషిని అడుగుతాం

కేసా రవి,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మిర్యాలగూడ

మిర్యాలగూడలోని రివర్ ఆస్పత్రిలో స్టంట్ వేయకుండానే వేసినట్టు బిల్లు వసూలు చేసిన విషయంపై తమకు ఫిర్యాదు అందిందని దీనిపై ఆసుపత్రి యాజమాన్యానికి సంజాయిషని అడుగుతాం. వచ్చిన ఫిర్యాదును డిఎంహెచ్ఓ కు పంపించాను. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఆస్పత్రిలో జరుగుతున్న సంఘటనలపై విచారించి చర్యలు తీసుకుంటాం. ఆసుపత్రిలో స్టంట్ వేయకుండానే వేసినట్లు ఆరోపణలు రావడం వాస్తవమే.. దానిని నిర్ధారించాలంటే డిఎం కార్డియాలజిస్ట్ అవసరం. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై కేర్ సిట్ తీసుకొని మెడికల్ కాలేజీకి పంపించి విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.

ప్రవీణ్ కుమార్ ఆరోపణలు అవాస్తవం...సైదిరెడ్డి

ఆస్పత్రి ప్రతినిధి

స్టంటు వేసినప్పటికీ వేయలేదని ప్రవీణ్ కుమార్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవం తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయి బలహీనంగా ఉండటంతో రెండు వాలు వాల్స్ కు మాత్రమే స్టంట్ వేశాం.



లక్ష్యాన్ని సాధించేందుకు అంకితభావంతో కృషి చేయాలి

- విద్యార్థులు పరీక్షల లక్ష్యంతో పాటు జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి
- ఒకసారి అనుకున్నది సాధిస్తే తక్కినవన్ని అవే వస్తాయి
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పరీక్షల లక్ష్యంతో పాటు, జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. శుక్రవారం ఆమె జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర సంక్షేమ వసతి గృహంలో నల్గొండ గిరిజన బాలుర వసతి గృహ విద్యార్థులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన పదవ తరగతి ప్రేరణ తరగతులకు హాజరై మాట్లాడారు. విద్యార్థులకు స్ఫూర్తి నింపుతూ ప్రతి విద్యార్థి తన బలాన్ని, బలహీనతలను విశ్లేషణ చేసుకోవాలని, పరీక్షలలో మార్కులను ఎలా పెంచుకోవాలో ఆలోచించాలని చెప్పారు. పదవ తరగతి పరీక్షలకు ఇంకా ఒక నెల సమయం ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి తన సామర్థ్యం తో పాటు సబ్జెక్టు విషయాన్ని సైతం అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఇందుకుగాను ఏ విషయంలో వెనకబడి ఉన్నారో దాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలో దృష్టి సారించి ఎవరికి వారే విశ్లేషణ చేసుకుంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని సూచించారు. అంతేకాక విద్యార్థులు ఒకరికొకరు తాము నేర్చుకున్న విషయాలను పరస్పరం చర్చించుకోవాలని, చదివే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, గుర్తుంచుకునే నైపుణ్యాల పై దృష్టి సారించాలని, కష్టపడి చదవాలని, ఏదైనా సమస్య వస్తే వెనకడుగు వేయవద్దని, భయపడవద్దని, వార్తాపత్రికలను చదవడం అలవాటుగా చేసుకోవాలని, జనరల్ నాలెడ్జి పెంచుకోవడానికి కృషి చేయాలని చెప్పారు. ఎవరికి వారు ఏం కావాలో వారే నిర్ణయించుకోవాలని, ఒకసారి జీవితం లో అనుకున్నది సాధిస్తే తక్కినవన్నీ వాటంత అవే సమకూరుతాయని అన్నారు. ఈ సందర్భంగా వసతిగృహంలో ఆమె మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి, ఇన్‌చార్జి డిటి డబ్ల్యూఓ రాజ్ కుమార్, ఎ టిడబ్ల్యూఓ లక్ష్మారెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



సంత్ సేవాలాల్ జయంతికి ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలో జరగనున్న సంత్ సేవాలాల్ 285వ ఏర్పాట్లను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్ లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీవిని ఎరుగని రీతిలో జరుగనున్న జయంతి ఏర్పాట్లకు బంజారా నాయకులు , ఉద్యోగ ,ఉపాధ్యాయులు,మహిళలు,విద్యార్థులు,మహిళలు,యువకులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బంజారా భవన్ వరకు ర్యాలీ,బంజారా మహిళల వేషధారణ,డప్పు వాయిద్యాలు, కోలాట బృందంచే కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రవి తేజ,నాగు నాయక్,సిద్దు నాయక్,దశరథ్ నాయక్, సీతారాం నాయక్,మాన్య నాయక్, పాచ్చు నాయక్, రాకేష్ నాయక్, మంగ్యా నాయక్,జబ్బార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కస్తాలలో వైద్యశిబిరం

నవతెలంగాణ-చండూరు

బొమ్మర బోయిన మల్లయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా మండలంలోని కస్తాల గ్రామంలో హైదరాబాదుకు చెందిన యశోద ఆసుపత్రి వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ డా రాజు, ఎస్సై సురేష్, ఆర్. ఐ.మధు, ఎంపీఓ షఫీ హాజరయ్యారు. వైద్య శిబిరాన్ని మల్లయ్య సతీమణి బొమ్మర బోయిన జయమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కుటుంబ సభ్యులు బొమ్మర బోయిన సైదులు ప్రేమలత, డా బొమ్మర బోయిన కేశవులు, బొమ్మర బోయిన నాగార్జున, రమేష్ శ్రినిక, రాజు, దీపిక, జాహ్నవి, వేదశ్రి, లక్ష్మమ్మ వెంకటేశ్వర్లు పద్మ, కృష్ణయ్య అలివేలు తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బాలాజీ గ్యాస్ ఏజెన్సీస్‌పై చర్యలు తీసుకోవాలని మండలంలోని వెలిమినేడు ఎంపీటీసీ దేశబోయిన స్వరూప నర్సింహ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన కూరాకుల లక్ష్మి బాలాజీ గ్యాస్ ఏజెన్సీస్ వద్ద రెండు నెలల క్రితం గ్యాస్ బుక్‌చేసినట్టు తెలిపారు. తరువాత చూస్తే ఆ సిలిండర్లో మొత్తం వాటర్ ఉందన్నారు. ఇదే విషయం ఫోన్ ద్వారా చెప్పినా గ్యాస్ ఏజెన్సీస్ వాళ్ల పట్టించుకోకుండా వదిలేస్తున్నారని ఆరోపించారు. ఒక్క సిలిండర్‌కు ఒక వెయ్యి 20 రూపాయలను తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నేటి నుండి ఆసరా పింఛన్లు పంపిణీ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నేటి నుండి ఈనెల 29వ తేదీ వరకు తపాలా కార్యాలయాల ద్వారా ఆసరా పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు డిఆర్డిఎ పిడి. నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారుల సంబంధిత పోస్టల్ శాఖ వారి నుండి పొందాలని, దళారులను నమ్మవద్దని తెలిపారు.

శివాలయ పాలకమండలికి నోటిఫికేషన్ జారీ

నవతెలంగాణ-గుడిపల్లి

మండలంలోని కొదండాపురం గ్రామంలో గల శ్రీ శివాలయ నూతన పాలకమండలి నియామకానికి దేవాదాయ శాఖ నోటిఫికేషన్ విడుదల చేయడమైనదని,ఆసక్తి గలవారు మార్చి 15వ తేది లోపు ధరఖాస్తు చేసుకోవాలని దేవాదాయ శాఖ అధికారి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రైతులపై బీజేపీ ప్రభుత్వ ధమనకాండ నశించాలి

- సీఐటీయూ, రైతు సంఘాల నిరసన

నవతెలంగాణ -నల్గొండ టౌన్

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులపై కొనసాగిస్తున్న దమనకాండను ఆపు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద రైతు కార్మిక సంఘాలతో కలిసి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో రైతులు సంవత్సరకాలం చేసిన ఆందోళనతో కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేస్తామనీ మద్దతు ధర చట్టం చేస్తామని రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని రాతపూర్వక హామీని ఇచ్చి అమలు చేయకుండా ఉండడంతో ప్రస్తుతము హర్యానా పంజాబ్ చండీగఢ్ రాష్ట్రాలలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం తమ బలగాలతో భాష్పవాయువులు వాటర్ కెనాన్లు రబ్బరు బులెట్లు ముళ్లకంచలు వేసి అనేక నిర్బంధాలకు గురిచేయడం సరికాదని ఈ బుల్లెట్ల వర్షంలో శుభకరన్ సింగ్ అనే యువరైతు చనిపోయారని పేర్కొన్నారు. ఈ చావుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తూ కుటుంబాన్ని ఆదుకునీ గాయపడిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తము పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని కోరుతున్న రైతులపై ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా చేసి కార్మికులను యాజమాన్యాలకు కట్టు బానిసలను చేస్తున్నదని వెంటనే నాలుగు లేబర్ కొడ్లను రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు భిక్షం, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్, సిఐటియు జిల్లా నాయకులు సలువోజు సైదాచారి, గడ్డం రాములు, కళ్లెం బుచ్చిరెడ్డి, మల్లేపల్లి రాంబాబు, వడ్డే రవి, చెరుపల్లి శివమ్మ, పాలకూరి అండాలు,పోలే వెంకన్న, ఎల్లయ్య, రమేష్, ఈర్ల మారయ్య సల్లోజు విష్ణుమూర్తి, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.


నల్గొండ టౌన్

నల్లగొండ డెస్క్ : కేంద్ర ప్రభుత్వం రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నలగొండ మండలం అప్పాజీపేట గ్రామంలో స్థానిక పాల కేంద్రం వద్ద రైతులు కార్మికులతో కలిసి బ్లాక్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తను ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేసి రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు ఎర్రబోతు గోపాల్ రెడ్డి, దోడ్డపాటి నర్సిరెడ్డి, రాములు, సైదులు, కటాల్ రెడ్డి, లక్ష్మయ్య, అంజయ్య, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, వెంకన్న, ప్రతాపరెడ్డి, భిక్షం మల్లయ్య, యాదయ్య, యాదగిరి రెడ్డి, మల్లయ్య, నరసింహ, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

దేవరకొండ : రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు . ఢిల్లీలో రైతులపై పోలీసుల దాడిని నిరసిస్తూ శుక్రవారం స్థానిక బస్టాండ్ సమీపం లోని ప్రధాన రహదారిపై నల్ల బ్యానర్ తో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసుల దాడిలో మరణించిన రైతు శుభకరనసింగ్ మరణం బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం హత్య చేసిందని ఆరోపించారు. రైతు మరణం పై పూర్తి బాధ్యత బిజెపి ప్రభుత్వం వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ప్రజాస్వామ్య దేశంలో సమస్యలను పరిష్కారం కాకపోతే పోరాటాలు నిర్వహించాలని, నిరసన తెలిపే హక్కు చట్టంలోనే ఉందని వారన్నారు. పోలీస్ కాల్పులు మరణించిన రైతు శుభకరం సింగ్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ నాయకులు బిజిలిలింగయ్య, ఎండి రహీం, నల్ల శీను, బి .వెంకటేష్, అంజి ,ఎడ్ల కాశయ్య, ధనయ్య ,ఏసోబు తదితరులు పాల్గొన్నారు.


నల్గొండ డెస్క్


దేవరకొండ

ప్రతిరోజు వంద మంది కూలీలు పని చేయాలి



- డీఆర్‌డీఓ నాగిరెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రతి గ్రామంలో రోజు వంద మంది ఉపాధి హామీ కూలీలు పనిచేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని బట్లపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రతి కుటుంబానికి వంద రోజుల పని దినాలు కల్పించాలని,అందుకు అనుగుణంగా 300% శాతం పనులను గుర్తించి సాంక్షన్ తీసుకొని సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు.ఎండాల తీవ్రత పెరగడంతో గ్రామపంచాయతీ నుండి ఉపాధి హామీ కూలీలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు.ఇందుకుగాను గ్రామపంచాయతీకి డబ్బులు చెల్లిస్తారని తెలిపారు.ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసి 100% మొక్కల జర్మినేషన్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని,ప్రతి నర్సరీ కి షేడ్ నెట్ ఏర్పాటు చేయాలని సిబ్బందికి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మస్టర్లను పరిశీలించి కూలీలతో మాట్లాడుతూ టి ఏ,ఎఫ్ ఎ లు ఇచ్చిన కొలతల ఆధారంగా పనిచేసే రోజువారి కూలి 272 రూపాయలు వచ్చే విధంగా చూసుకోవాలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు.ప్రతి కూలీకి ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని,ఆధార్ బేస్డ్ పేమెంట్ చేయడం జరుగుతుందని కూలీలకు వివరించారు. వీరి వెంట అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నవీన్, ఎంపీడీవో మునయ్య,ఏపీవో వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి అక్షిత, ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షమయ్య,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం


నవతెలంగాణ-దేవరకొండ

పట్టణ ప్రముఖ న్యాయవాది నెమ్మికంటి సోమన్న 3వర్ధంతి సందర్భంగా శుక్రవారం బాలికోన్నత పాఠశాలలో వివిధ రకాల పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థినీలకు ప్రథమ ,ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సోమన్న కుమారులు గౌరీశంకర్, రమాశంకర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రెబేకా, విజయలక్ష్మి, మధుబాల, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు ఎస్. ఉమామహేశ్వర్ , సీనియర్ న్యాయవాది గాజుల ఆంజనేయ లు, న్యాయవాదులు గణేష్, శంకర్, లలిత, సర్వేయర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యయ నిర్వహణ కమిటీ సభ్యులకు శిక్షణా తరగతులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల వ్యయ నిర్వహణ కమిటీ సభ్యులకు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ఎన్నికల ఎక్స్ పెండించర్ అండ్ మానిటరింగ్ నోడల్ అధికారి, జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ వ్యయ పరిశీలకుల బృందాలు, ఎంసీఎంసీ కమిటీ సభ్యులకు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని ఎలా లెక్క కట్టాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చెక్ పోస్ట్ ల వద్ద ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహించడం, బ్యాంకుల ద్వారా మొత్తాలు దొరికిన సమయంలో తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంతేకాక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయానికి సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణ, ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్, కోపరేటివ్, లీడ్ బ్యాంక్, ఎక్సైజ్, ట్రాన్స్కో, పోలీస్, కోపరేటివ్, ట్రెజరీ, ప్లానింగ్ అధికారులతో కలసి పని చేయాలన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి యు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) విధులు బాధ్యతలు, వ్యయ నిర్వహణ ప్రకటనలు జారీ అనుమతులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమయ్యే న్యూస్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్, ఎస్‌బిసి అధికారి గణపతి రావు, ఎంసీఎంసి సభ్యులు శేషాచార్యులు, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.



కరణ్ సింగ్ కుటుంబానికి రూ. 1 కోటి ఆర్థిక సహాయం చేయాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఢిల్లీ సరిహద్దుల్లో శాంతియుతంగా రైతుల సమస్యల కోసం పోరాటం చేస్తున్న రైతు సంఘాల నాయకుల పై కేంద్ర ప్రభుత్వం టియర్ గ్యాస్ రబ్బరు బుల్లెట్లు వాడటం దుర్మార్గమని టీన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి అన్నారు చనిపోయిన యువరైతు కరణ్ సింగ్ కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయల ఆర్థిక సహాయం చేయాలన్నారు గతంలో రైతులకు ప్రధానమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. శత్రు దేశాల సైనికులపై వాడాల్సిన టీఆర్ఎస్ రబ్బర్ బుల్లెట్లను సొంత దేశములో రైతులపై బీజేపీ ప్రభుత్వం వాడుతుందన్నారు రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు జాప్యం లేకుండా రైతుల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాక పై అప్రమత్తంగా ఉండాలి

- షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలి : జిల్లా జడ్జి రాంగోపాల్



నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడలో అదనపు కోర్టుల ప్రారంభోత్సవానికి, కోర్టు భవనం శంకుస్థాపనకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి హాజరవుతున్నందున స్థానిక న్యాయమూర్తులు న్యాయవాదులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా జడ్జి రాంగోపాల్ సూచించారు. శుక్రవారం పట్టణం లోనీ కోర్టు ఆవరణలో నేడు జరగబోయే శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాల పై స్థానిక జడ్జిలతో బార్ అసోసియేషన్ సభ్యులతో సమీక్షించారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్జీలు శ్యాంసుందర్,భవ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవ బత్తిని నాగార్జున ప్రధాన కార్యదర్శి సాధు శరత్ బాబు, కోశాధికారి పాషా, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మరణించిన గురుకుల పాఠశాల విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలి

- గురుకుల విద్యార్థుల మరణాలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరపాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు
- రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్.శ్రీధర్‌కు వినతి



నవతెలంగాణ-సూర్యాపేట

మండలంలోని ఇమాంపేట గురుకుల పాఠశాలలో మరణించిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, విద్యార్థులు మరణాలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు.శుక్రవారం హైదరాబాద్ లోని బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎస్సి కులాల అభివృద్ధి శాఖా ప్రిన్సిపాల్ సెక్రెటరి ఎస్.శ్రీధర్ కు కెవిపిఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.ఆ విద్యార్థుల కుటుంబాలను ఆదుకొవల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. పేద కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వైష్ణవి,అస్మిథల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని పేర్కొన్నారు. అదేవిధంగా 25 లక్షల రూపాయల ఎక్స్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,రాష్ట్ర కమిటీ సభ్యులు బాలపీరు,వైష్ణవి తల్లిదండ్రులు దగ్గుపాటి వెంకన్న, భాగ్యమ్మ హస్మిథ తల్లి ఇరుగు జ్యోతీ, టి ఎస్ ఎంర్పిపిఎస్ జిల్లా నాయకులు పాలడుగు పరుశరాములు, నాయకులు సొమపంగు నర్సయ్య,క్రాంతి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-కోదాడరూరల్

రైతు సంఘాల ఆధ్వర్యంలో, ప్రభుత్వ బలగాలు పంజాబ్, హర్యానా బోర్డర్లో రైతాంగ ఉద్యమకారులపై జరిపిన దాడిలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటనకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ను పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం దేశంలో దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్నదని, ఢిల్లీ పంజాబ్ హర్యానా సరిహద్దుల్లో ఉద్యమిస్తున్న రైతాంగం పై కేంద్ర ప్రభుత్వం అత్యంత పాశవికంగా పోలీసు మిలిటరీ చేత రైతులను దేశద్రోహులుగా చూస్తూ వారిపై దాడి చేయడం కాల్పులు జరపడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కాల్పుల్లో పంజాబ్ కు చెందిన శుభకరణ్ సింగ్ అనే యువరైతు మృతి చెందాడు. గత ఉద్యమ సమయంలో రైతులకు ఇచ్చినటువంటి హామీలు ఏవైతే ఉన్నాయో మద్దతు ధరకు చట్టబద్ధత, స్వామినాథన్ కమిటీ సిఫార్సులాంటి తదితర అనేక మైనటువంటి హామీలను అమలు చేయకుండా రైతులను ప్రజలను మభ్యపెడుతు మోసంచేస్తున్న సందర్భంగా తిరిగి రైతాంగ రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలియజేస్తున్న సందర్భంగా వారిపై తీవ్రమైన దాడి జరపడం ఎక్కడికక్కడ వారిని చిత్రహింసలు గురి చేయడం వారిపై భాష్పవాయుగోళాలుప్రయోగించడం చాలా దుర్మార్గమన్నారు. ఇకనైనా మోడీ ప్రభుత్వం రైతాంగానికి క్షమాపణలు చెప్పి ఆనాడు రైతాంగానికిఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో దేశవ్యాప్త రైతాంగ తిరుగుబాటులో మోడీ ప్రభుత్వం కొట్టుకపోక తప్పదన్నారు. చనిపోయిన శుభ కరణ్ సింగ్ కు నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ డివిజన్ నాయకులు ఉదయగిరి, సిపిఎం పార్టీ రైతు సంఘం జిల్లా నాయకులు వీరాంజనేయులు , సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె లతీఫ్, ఏఐకేఎంఎస్ నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి ,దాసరి శ్రీనివాస్, కామల్ల సైదులు, మద్దెల వెంకన్న,జాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలవాలి

- పాత్రికేయులు మోడల్ కోడ్‌పై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నందున మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటి (ఎంసిఎంసి)పై జిల్లాలోని మీడియా ప్రతినిధులు పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్స్ వి.రమేష్, పి. వెంకటేశ్వర్లు, సిహెచ్. శ్రీనివాస్‌లు తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆదేశాల మేరకు ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో జిల్లాలోని ఎంసిఎంసి పై ప్రింట్ అండ్ ఎలాక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దినపత్రికలలో పెయిడ్ న్యూస్, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ నెట్ వర్క్ ప్రకటనలు కమిటీ పరిశీలిస్తోందని అన్నారు. అదేవిదంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు 3 రోజులు ముందుగా, గుర్తింపు లేని పార్టీలు 7 రోజుల ముందు ప్రకటనల కొరకు అనుమతి తీసుకోవాలన్నారు. రోజువారీ వచ్చే ప్రకటనలను ఎన్నికల రేట్ల ప్రకారంగా అంచనా వేసి తదుపరి చర్యలు తీసుకుంటారని తెలిపారు. అభ్యర్థి నామినేషన్ వేసిన రోజు నుండి ఖర్చులను షాడో రిజిస్టర్ నందు నమోదు చేస్తారని తెలిపారు. స్వీప్ కార్యక్రమం ద్వారా ఎన్నికలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎగ్జిట్ పోల్ ఎన్నికలకు ముందు 48 గంటల లోపు ప్రచురణ చేయరాదని తెలిపారు. పోలింగ్‌కి రెండు రోజుల ముందు వార్త పత్రికలలో ప్రచురించే ప్రకటనల కొరకు ముందస్తు ప్రి సర్టిఫికెషన్ అనుమతి తీసుకోవాలన్నారు. .వాస్తవ వార్తలను మాత్రమే ప్రచురించాలని, ఊహాజనీత వార్తలను పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచురించకూడదని తెలిపారు. ఈ సమావేశంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు..



ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బాలల పరమేష్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఆర్థికసాయంగా గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో గుడ్డి పెళ్లి మధుకర్ రెడ్డి 5000 రూపాయలు నర్సింగ శ్రీనివాస్ గౌడ్ 5000 బింగి కృష్ణమూర్తి గారు 1000 ఆకార శ్రీను 500 మేకల సత్యనారాయణ 500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో నర్సింగ కృష్ణమూర్తి మామిడి సత్యనారాయణ తాటిపాముల జలంధర్ కుంభం సత్తయ్య మామిడి నాగరాజు రింగు నరహరి నోముల నరేష్ కోటమర్తి వెంకన్న పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్రంలోని అల్ప సంఖ్యాక వర్గాల వారు విదేశాలలోపై చదువుల నిమిత్తం ముఖమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె.జగదీశ్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆగస్టు 1 నుండి డిసెంబర్ 31-2023 కాలంలో (ఫాల్ సీజన్) అడ్మిషన్ తీసుకొని అర్హత కలిగిన అభ్యర్థులు www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి తెలిపారు. విద్యార్థుల తల్లితండ్రుల వార్షిక ఆదాయం రూ. 5 లక్షల లోపు ఉండాలని విద్యార్థిని విద్యార్థుల వయస్సు 35 సంవత్సరాలకు మించకుండా ఉండాలని అన్నారు. ఇ పథకం కింద ఎంపిక చేయబడిన ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్ ఆర్థిక సహాయం కింద రూ. 20,00,000(ఇరవై లక్షలు) రెండు విడుతలలో చెల్లిస్తారని తెలిపారు. అలాగే విమాన ప్రయాణ చార్జీలు రూ. 60,000(అరవై వేలు) మించకుండా చెల్లించడం జరుగుతుంది పేర్కొన్నారు. దరఖాస్తులను ఆన్ లైన్ నందు తేది 20.03.2024 సా. 5.00 గంటల వరకు నమోదు చేసుకోవాని, ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తులను మూడు జతల జిరాక్స్ పేపర్లను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రూం నంబర్ ఎఫ్ 05 లో గల మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఇతర పూర్తి వివరాలకు ఆన్ లైన్ వెబ్ సైట్ లేదా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము, సూర్యాపేట ఫోన్ నం.9247720650, 9492611057లను సంప్రదించాలని పేర్కొన్నారు.

మోడల్ స్కూల్ దరఖాస్తులకు తేదీ పొడిగింపు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మోడల్ స్కూల్ దరఖాస్తుకు వచ్చే నెల రెండవ తేదీ వరకు గడువు పొడిగించినట్లు మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జి ప్రమీల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి 6వ, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లలో చేరుటకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ఫారాలను పాఠశాల ఆఫీసులో ఇవ్వాలని అన్నారు. వివరాలకు www.telanganams.cgg.gov.in అను వెబ్సైట్ సందర్శించాలని అన్నారు. ఇతర వివరాలకు 9133033320 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మార్కెట్ చైర్మెన్‌గా కొప్పుల వేణా రెడ్డి, వైస్‌చైర్మెన్‌గా వీరన్న నాయక్

- వివరాలు పంపిన మాజీమంత్రి దామోదర్ రెడ్డి
- సంబురాల్లో అభిమానులు



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ లోనే అతి పెద్ద వ్యవసాయ మార్కెట్ గా పేరుగాంచిన సూర్యాపేట మార్కెట్ కమిటీ ఏర్పాటు కోసం మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పూర్తి స్థాయిలో కసరత్తు చేసి వివరాలను జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు పంపారు.ఆర్డిఆర్ కమిటీ నియామకం పై పంపిన జాబితా ప్రకారం.....మార్కెట్ కమిటీచైర్మెన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి పేరును ఆర్డిఆర్ ఖరారు చేశారు. అదేవిధంగా చివ్వేంల మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్ కు వైస్ చైర్మెన్ పదవి దక్కింది. ఈ మేరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఆనందోత్సాహాలతో సోషల్ మీడియాలో వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ హల్ చల్ చేస్తున్నారు.అదేవిధంగా గత పది సంవత్సరాలు గా మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి వెంట ఉంటూ పార్టీ కోసం పని చేసిన వారికి కమిటీలో డైరెక్టర్ లుగా పదవులను కేటాయించారు.డైరెక్టర్లు గా తిరుమల్ రావు,నక్రేకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న,గోపాగాని పెద్ద వెంకన్న, మిడిమెలపు దామోదర్ రెడ్డి,ఆర్తి కేశవులు,గోగుల పద్మ,చెన్నోజ్ నర్సింహా చారి,నాగుల శ్రీనివాస్,షేక్ అబ్దుల్ కరీం, ఉప్పల సత్యనారాయణ, మాడుగుల నవీన్‌ల పేర్లను దామోదర్ రెడ్డి సిఫార్సు చేశారు. వీలైనంత త్వరగా సూర్యాపేట మార్కెట్ కమిటీని ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు చేపట్టేలా సంబంధితులకు అవసరమైన సూచనలను అందజేయాలని ఆయన కోరారు. ఈ మేరకు దామన్న కమిటీకి సంబంధించిన పూర్తి వివరాలను జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పంపినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రెండు మూడు రోజుల్లో అధికారికంగా కమిటీని ప్రకటించే అవకాశం ఉంది. ప్రస్తుతానికి సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మాత్రం మార్కెట్ చైర్మన్‌గా కొప్పుల వేణా రెడ్డి నియమితులైనట్లు ఫోటోలు పెట్టి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇదిగాక స్థానిక రెడ్ హౌజ్ కు వెళ్లి వేణారెడ్డిని కలిసి భారీ గజమాలలు, బొకేలు, శాలువాలతో సన్మానించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అదేవిధంగా నియామకం పట్ల దామోదర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. పార్టీ కోసం సర్వం త్యాగం చేసిన కొప్పుల వేణా రెడ్డి కి మార్కెట్ చైర్మెన్ పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించారని ఆయన అభిమానులు సంబురాలు జరుపుకుంటున్నారు.



బీటీ రోడ్లకు శంకుస్థాపన



నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని జలాలపురం గ్రామం నుండి గుల్ల బండ తండా వరకు రూ.2కోట్లా 25 లక్షల బీటీ రోడ్లు శుక్రవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందులసామేలు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జలాలపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.10 కోట్లు మంజూరు చేశారని, ప్రతి గ్రామంలో రోడ్ల సమస్య ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని లక్ష మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దాచేపల్లి శీను, మండలాధ్యక్షుడు నరేష్, జిమ్మిలాల్, సుంకరి జనార్ధన్, మూల అశోక్ రెడ్డి, దాచేపల్లి వెంకన్న, వీర శేఖరయ్య, కొమ్ము వెంకటమ్మ, కందుకూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సీతారామచంద్రస్వామిని పెళ్లి కొడుకుగా పట్టు వస్త్రాలతోఅలంకరించారు.అనంతరం సాంప్రదాయబద్ధంగా తిరుప్పావై సేవలు ప్రాతకాల సేవలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈఓ కొండారెడ్డి స్థానాచార్యులు ముడుంబా దామోదరాచార్యులు బద్రి నారాయణ చార్యులు అర్చకులు నరసింహచార్యులు నారపరాజు శ్రీనివాసరావు పొనుగుగుపాటి అశోక్ గుండా రమేష్ ఆండాలు తమ్మన సుజాత పద్మ కొత్త లలిత తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రైతులపై దాడులకు పాల్పడుతున్న మోడి ప్రభుత్వం వెంటనే గద్దె దిగిపోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా)ఆధ్వర్యంలో బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం రైతులు పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నడిపించారని, ప్రభుత్వం మెడలు వంచి నల్ల చట్టాలు రద్దు చేయాలనే డిమాండ్ ను మోడీ ప్రభుత్వం అంగీకరించిన నేటికి అమలుకు పూనుకోలేదన్నారు. దీనికి నిరసనగా దేశం నలుమూలల నుండి ఢిల్లీ సరిహద్దుల్లో నిరసన కార్యక్రమం చేస్తుంటే, వారిపై టియ్యర్ గ్యాస్ ఉపయోగించడం, రబ్బర్ తూటాలతో కాల్పులు జరిపి రైతు ల ప్రాణాలు బలిగొన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులపై మోడీ ప్రభుత్వం పరోక్షంగా చేస్తున్న కిరాయి హత్యలన్నారు. స్వామినాధన్ కమిటీ సిపారస్ లను అమలు చేయాలనీ, రైతు పండించే పంట కు గిట్టుబాటు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. కాల్పుల్లో మరణించిన రైతు కుటుంబానికి రూ. కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించి, రైతులపై చేస్తున్న దాడులను వెంటనే ఆపి,సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇంకా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రమేష్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ,ఉపాధ్యక్షులు రేణుక,కోశాధికారి జయమ్మ, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వీరబాబు, జిల్లా కమిటీ సభ్యులు చిత్తలూరి లింగయ్య,శ్రీకాంత్, వినయ్,పద్మ,సునిల్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-చిలుకూరు

నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు కల్యాణ లక్ష్మి పథకం ఆసరాగా ఉంటుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మండ లంలోని 17 గ్రామాలకు 35 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఆడపిల్లల పెళ్లిళ్ళ చేయడానికి భారంగా మారిన ఈ రోజుల్లో కల్యాణ లక్ష్మి పథకం ఆసరాగా ఉంటుందని తెలిపారు. అనంతరం చిలుకూరు గ్రామానికి ఒకటి బేతవోలు గ్రామానికి 8 ఆచార్యుల గూడెం గ్రామానికి ఒకటి పోలేని గూడెం గ్రామానికి నాలుగు జర్రిపోతుల గూడెం గ్రామానికి నాలుగు కొండాపురం గ్రామానికి 5 సీతారాంపురం గ్రామానికి ఒకటి రామాపురం గ్రామానికి రెండు శీతలతండ గ్రామానికి రెండు దూదియా తండ గ్రామానికి ఒకటి నారాయణపురం గ్రామానికి ఆరు మొత్తం 35 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ లు సీతయ్య మంజుల ఆయా గ్రామాల లబ్దిదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజం

- ఎంపీపీ భూ రెడ్డి కళావతి సంజీవరెడ్డి


నవతెలంగాణ-నూతనకల్



ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డిలు అన్నారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల ఎంపీడీవో గా బదిలీ అయినా ఇందిరను ఘనంగా సన్మానం చేశారు. గత ఐదు సంవత్సరాలు ఎంపీడీవో మండల ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు అనంతరం పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వేరువేరు శాల్వాలతో తో ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎంపీడీవో సునీత ఎపిఒ శ్రీరాములు పిఆర్ఏఈ లావణ్య సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు చూడి లింగారెడ్డి సర్పంచులు మాజీ సర్పంచులు కొంపల్లి రాంరెడ్డి మరాఠీ రామస్వామి మరాఠి రామస్వామి బొల్లెపల్లి అశోక్ ఎంపిటిసిలు పన్నాల రమ మల్లారెడ్డి సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది మాజీ సర్పంచులు ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

3న పల్స్ పోలియో


నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మార్చి 3వ తేదీ నుంచి మూడు రోజుల పాటు పల్స్ పోలియో నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత తెలిపారు. పల్స్ పోలియోపై శుక్రవారం పట్టణంలో నిర్వహించిన వైద్య సిబ్బంది, ఆశ మరియు అంగన్వాడీ అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో మండలంలోని ఐదేళ్లలోపు పిల్లందరికి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. మొదటిరోజునే 90 శాతం లక్ష్యాన్ని పూర్తిచేయాలని, గృహ సందర్శనలో మిగతా పిల్లలను గుర్తించి, తదుపరి రెండు రోజుల్లో పోలియో చుక్కలు వేయాలన్నారు. పోలియో కేంద్రాలతో పాటు, బస్టాండులో, అపార్ట్‌మెంట్ నిర్మాణాలు జరిగే చోట, సంచార జాతుల నివాస స్థలాల్లో ఇటుక బట్టీల వద్ద పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, రూట్ సూపర్వైజర్లు, నూర్జహాన్ భేగం, సీహెచ్ పద్మ, గజగంటి ప్రభాకర్, ఇందిరాల రామకృష్ణ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-అర్వపల్లి



శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరిం చుకొని శనివారం రాత్రి లక్ష్మీనరసి ంహస్వామి కల్యాణోత్సవం సందర్భంగా ఆలయ ఏర్పాట్లను శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామేలు పరిశీలించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డిని ఆలయ అర్చకులు అర్వపల్లి రాంబాబు ఆచార్యులు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి ఎస్సై ఏడుకొండలు

నవతెలంగాణ-తుంగతుర్తి



సైబర్ నేరాలపై,మానవ అక్రమ రవాణా, మహిళలు,పిల్లల భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే,అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు,షీ టీం ఇంచార్జ్ సూర్యాపేట డిఎస్పి రవి ల ఆదేశాల మేరకు సీఐ శ్రీనివాస్,ఎస్ ఐ ఏడుకొండలు ఆధ్వర్యంలో తుంగతుర్తి గిరిజన గురుకుల పాఠశాల,కళాశాలలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో మాట్లాడారు.ఈ మేరకు పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత,రక్షణ,మానవ అక్రమ రవాణా,లింగ వివక్షత గురించి,100 డైల్ గురించి,సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్ ,సైబర్ నేరాలు టోల్ ఫ్రీ నెంబర్ 1930, సెల్ ఫోన్ వల్ల కలిగే అనర్థాలు విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండటం వంటి అంశాలపై ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి,పోలీస్ కళాబృందం ఇన్చార్జి ఎల్లయ్య,గోపయ్య, చారి,నాగార్జున, విజయ్,ఉపాధ్యాయ బృందం విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుదాం

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)



విప్లవోద్యమ సీనియర్ నాయకులు ఆరుట్ల శంకర్ రెడ్డి 2వ వర్ధంతిని పురస్కరించుకుని రైతు కూలీ పోరాట సమితి ఆధ్వర్యంలో రామన్నగూడెం గ్రామంలోని మెయిన్ సెంటర్లో ఆరుట్ల శంకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు- కూలి పోరాట సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షులు బొమ్మకంటి కొమరయ్య మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రామన్నగూడెం గ్రామం నాటి నుండి నేటి వరకు ఒక ఉద్యమ కేంద్రంగా ఉందన్నారు. భూస్వామ్య,పెత్తందారీ వ్యతిరేక పోరాటాలు, ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించడంలో ఈ గ్రామం ముందుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ పోరాట సమితి నాయకులు బెల్లి నాగరాజు, బత్తుల గురువయ్య రాచకొండ మల్లయ్య, జుజ్జూరి సత్యం,లచ్చిరెడ్డి,పుల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, సూర్యనారాయణ, లింగారెడ్డి, రామచంద్రు, బి వెంకన్న, మరియు అమరుడు కామ్రేడ్ ఆరుట్ల శంకర్ రెడ్డి జీవిత సహచరి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని అల్వాలపురం గ్రామంలో శ్రీకాంత్ నివాసంలో శ్రీలక్ష్మీ కంటి హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ మాట్లాడుతూ వైద్య శిబిరానికి వచ్చిన గ్రామ ప్రజలకు అవసరం ఉన్న వారికి ఉచితంగా శుక్లాల ఆపరేషన్ 26న నిర్వంహిచానున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి కంటి హాస్పిటల్ అసిస్టెంట్ రంజిత్, వీరబాబు, శ్రీను, వెంకటనారాయణ, గోవిందరావు, వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే ఉత్తంపద్మావతి రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ 21వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయ అధ్యక్షులు వనపర్తి రామయ్య ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహొత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్, దేవాలయ కమిటీ కోశాధికారి బెక్కం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మల్లు దుర్గారెడ్డి, కుర్రి నర్సయ్య, పల్లా వెంకటేశ్వర్లు, చిత్తలూరి రామయ్య, కమిటీ సభ్యులు మల్లు బిక్షా రెడ్డి, దాచేపల్లి నరేష్, వనపర్తి వీరయ్య పల్లా నరసయ్య, బులిశెట్టి నారాయణ , పరిపూర్ణాచారి, గోవర్ధన్, రమేష్, సైదా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | ఫిబ్రవరి 24, 2024 | www.navatelangana.com

బీజేపీ పైశాచిక దాడులు సరికాదు

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఢిల్లీ సరిహద్దులో ప్రజాస్వామ్యయుతంగా ఉద్యమిస్తున్న రైతులపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం పైశాచిక దాడులు సరికావని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని పండించిన పంటకు ప్రభుత్వం కనీస మద్దతు ధర ఇవ్వాలని, విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని రైతులు నిరసన తెలుపుతుంటే యువ రైతు శుభకరన్‌సింఘ్‌పై పోలీసు తుపాకీ తూటాలతో హత్య చేయడం పాశవికచర్య అన్నారు. అన్నం పెట్టే రైతులపై నిర్బంధాలు మోపడం అప్రజాస్వామిక చర్య అని ఆయన ఆరోపించారు. రైతు హత్యపై సమగ్రవిచారణ జరిపించి హర్యానా ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతు ఉద్యమం తీవ్ర స్థాయిలో కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు.

గ్రామానికి హైమాస్ట్ లైట్లు బహూకరణ



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామంలోని వివేకానంద విగ్రహం సెంటర్‌లో రూ.70 వేల విలువైన హైమాస్ట్ లైట్లను గ్రామానికి చెందిన వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ తన సొంత నిధులు వెచ్చించి నాలుగు హైమాస్ట్ లైట్లను బిగించారు. సాయికుమార్ గౌడ్ స్విచ్ ఆన్ చేసి లైట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూనూరు రాజు, కూనూరు నరేష్ గౌడ్, గోగు మధు యాదవ్, జెల్ల శ్రీనివాస్, మేడి ఆంజనేయులు, బైకాని మల్లేష్, ఎస్కే.మోహిన్, కడారి లక్ష్మణ్, శానగొండ గోపాల చారి, మేడి లింగస్వామి, నేరేటి మల్లేష్, రాపోలు, రాపోలు సాంబయ్య, మేడి గంగయ్య, గోగు సత్తయ్య, దూదిమెట్ల బుచ్చయ్య, గోగు ముత్యాలు, మేడి కృష్ణ, చెరుకు శంకరయ్య, బద్దుల శంకరయ్య, కట్టా దశరథ రెడ్డి, గుర్రం ముత్తయ్య పాల్గొన్నారు.

జనసంద్రంగా మారిన మేడారం

- మొదటి జాతరలోనే 30 వేల మందికిపైగా భక్తుల దర్శనం
- నేడు తల్లీకూతుళ్ల వనప్రవేశంతో ముగియనున్న జాతర



నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని చిన్న మేడారం, చల్లూరు యాదాద్రి మేడారం, లక్ష్మక్కపల్లి గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర శుక్రవారం జనసంద్రంగా మారినది. కొబ్బరికాయలు కొట్టడం, ఒడిబియ్యం సమర్పణ, తలనీలాలు ఇవ్వడం, బోనాలు సమర్పించడం, నిలువెత్తు బంగారం అందించడం, కోళ్ల గొర్రెలు మొక్కులు చెల్లించడం, పసుపు కుంకుమ అందించడం, అమ్మవార్లకు వస్త్రాలు సమర్పించడం, నగదు రూపేనా హుండీలో మొక్కులు చెల్లించడం వివిధ మొక్కలు భక్తులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు వేలాదిమంది భక్తులు రాజాపేట మండలం జాతర్లకు విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. మొదటిసారి ప్రారంభమైన చల్లూరు యాదాద్రి మేడారం జాతరకు సుమారు 50 వేల మంది భక్తులు హాజరు కావడం విశేషం. మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి తో పాటు మరికొందరు జాతర నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పొట్టిమర్రి కూడలి ఇబ్రహీంపురం చౌరస్తా నుండి భక్తుల కోసం ఉచిత ఆటో వసతి కల్పించారు. జాతర వద్ద వ్యాపారస్తులకు ఉచితంగా స్థలాల కేటాయింపు సదుపాయం కల్పించి విద్యుత్తు, మంచినీరు, మజ్జిగ, వైద్య శిబిరాలు పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు జాతర సందర్శించగా వారికి నిర్వాహకులు స్వాగతం పలికి సత్కరించారు. జాతర వద్ద అనేక గుడారాలు వెలిశాయి. కుంకుమ భరణి ల రూపంలో గద్దలపై నెలకొన్న సమ్మక్క సారలమ్మ తల్లులను తనివి తీర దర్శించుకున్న భక్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. కోరిన కోర్కెలు తీర్చే కోయబిడ్డలు, దయగల తల్లులు అయిన జగమేలే సమ్మక్క సారలమ్మల దర్శనం కోసం చల్లూరు గ్రామానికి పుట్ట పగిలి చీమలు వచ్చినట్లుగా, అన్ని దారుల నుండి భక్తజన సందోహం జాతర వద్దకు చేరుకుంది. కల్లు సాకలు, శివసత్తుల శిగాలు, చిందులేసే యువకులు డప్పు వాయిద్యాలు మైకుల ద్వారా పాటలు "జై సమ్మక్క, జై సారలమ్మ"తో అమ్మవార్లను కొలుస్తూ జాతర సాగింది. పోలీసులు సంబంధిత అధికారులు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు చర్యలు తీసుకున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే అన్ని వర్గాల కులాల ఐక్యతకును చాటిచెప్పే విధంగా చల్లూరు యాదాద్రి మేడారం జాతర కొనసాగిందని మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి తోటి నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేస్తూ సహకరించిన పాల్గొన్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

మాజీ ఎమ్మెల్యేల ప్రత్యేక పూజలు..

మండలంలోని కుర్రారం చిన్న మేడారాన్ని శుక్రవారం దర్శించుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్‌లు సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకుని బంగారం సమర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొలిచిన వారికి కొంగు బంగారంగా అమ్మవారు భక్తులు కోరిన కోరికలను తీర్చుతున్నారు. కాబట్టే చిన్న మేడారం జన



సంద్రోహరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట జెడ్పిటిసి తోటకూర అనురాధ, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జాతర నిర్వాహకులు, నియోజకవర్గ నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్, మదర్ డైరీ డైరెక్టర్‌లు చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, ఆర్కాల రెడ్డి, గొల్లపల్లి రామ్ రెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, పారుపల్లి ఎంపీటీసీ రాపోలు కవిత తిరుపతిరెడ్డి, గుంటి మధుసూదన్ రెడ్డి, రాజపేట మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష, పల్లె సంతోష్, ఎడ్ల రామచంద్ర రెడ్డి, రేకులపల్లి మల్లారెడ్డి, బూత్కూరు నరసింహారెడ్డి, రాజపేట పట్టణ అధ్యక్షులు బెడిదే వీరేశం, గుంటి కృష్ణ ఎర్ర గోకుల జస్వంత్, కట్కం స్వామి, ఠాగూర్ ధర్మేందర్ సింగ్, కోయ బాలరాజు, సంఘీ ఉపేందర్, తిరుపతి రెడ్డి, ఎర్ర గోకుల రాజు, పంబ కరుణాకర్, పాండవుల లక్ష్మణ్ గౌడ్, నీల బిక్షపతి, గజ్జల రాజు, ఎస్కే కరీం, ములుగు సోమలింగం, గొడుగు రాజు, చెరుకు కనకయ్య మోత్కుపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, బూడిద బిక్షమయ్యగౌడ్‌లను సత్కరించారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ భువనగిరి పట్టణ ఉపాధ్యక్షులు ఎండి బాబా సహకారంతో పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గంద్ర శ్రీకాంత్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ శేక్.హమీద్ పాశ,మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థులు తమకు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి కష్టపడి చదవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు పరీక్ష సమయంలో నూతన ఉత్సాహం నింపిన వారవుతామని తెలిపారు.విద్యార్థి దశ నుండి, ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలన్నారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకొని పదవ తరగతి మరియు ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో వార్డెన్ ఎండి.శానుర్, ఉపాధ్యాయులు రమేష్, నవీన్, భిక్షపతి, మురళీమోహన్, తులసి ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లాస్యనందితకు ఘన నివాళి



నవతెలంగాణ-భువనగిరి

శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మరణించిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు లాస్య నందిత చిత్రపటానికి పూలమాల వేసి భువనగిరి బీఆర్ఎస్ శ్రేణులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, భువనగిరి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎవి కిరణ్, బిఆర్ఎస్ భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు, జడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, రచ్చ శ్రీనివాస్‌మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, అతికం లక్ష్మి నారాయణ, గోమరి సుధాకర్, నక్కల చిరంజీవి, రాచమల్ల రమేష్, తాడెం రాజశేఖర్, సుభాష్, సూరజ్, శివ, అజయ్, అంజత్, రహీమ్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

- విద్యుత్ డీఈ టీ.శ్రీనివాసచారి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విద్యుత్ వినియోగదారులకు సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్ డిఈ టీ.శ్రీనివాసచారి చెప్పారు. ఆలేరు సబ్ డివిజన్ పరిధిలో నాలుగు మండలాల విద్యుత్ అధికారులకు ఆలేరు పట్టణంలో శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్లలో ఏడి సూర్య నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఆలేరు, యాదగిరిగుట్ట, రాజపేట, మోటకొండూర్ మండలాల విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందించే విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆలేరు ఏఈ వెంకటేశం, యాదగిరిగుట్ట ఏ ఈ సురేందర్ నాయుడు, రాజపేట ఏఈ చంద్రశేఖర్, మోటకొండూర్ ఏఈ వినోద్ కుమార్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ వేలం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయంలో 2024-25వ సంవత్సరానికి గాను పలు కార్యక్రమాల అమలుకు బహిరంగవేలం వేయనున్నారు. ఆలయంలో పులిహోర, కవర్లు, విద్యుత్ సామాగ్రి, బ్లీచింగ్, ఫినాయిల్, సున్నం, యాసిడ్, చీపుర్లు, బ్రహ్మోత్సవాలకు, పండుగలకు పూలు, పండ్లు సరఫరా చేయుటకు మార్చ్ 1వ తేదీన సీల్డ్ టెండర్ నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి కలవారు సకాలంలో పాల్గొనాలని ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్‌బాబు తెలిపారు.

స్నేహితురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



మండలంలోని పెద్దకందుకూర్ జెడ్‌పిహెచ్‌స్ పాఠశాల 1998-99 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు తనతో పాటూ చదువుకున్న తోటి విద్యార్థిని గోధాల శాంతకుమారి అనారోగ్యంతో మరణించడంతో తన కుమారుడికి ఆర్థిక సాయం రూ.18 వేలను అందజేసి తమ స్నేహాన్ని చాటుకున్నారు.

మాజీ మంత్రిని కలిసిన మండల నాయకులు



నవతెలంగాణ-రామన్నపేట

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ సలహాదారుగా మాజీ మంత్రి ముహమ్మద్ షబ్బీర్ అలీనీ నియమించడం పట్ల ఆయన కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర మైనార్టీ సెల్ వైస్ చైర్మెన్, రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రిజ్వాన్, మొహమ్మద్ అక్రం పాల్గొన్నారు.



యువత సొంతంగా ఉపాధి మార్గాలు ఎంచుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

యువకులుపై చదువులు చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాల కోసమే వేచిచూడకుండా సొంతంగా ఉపాధి మార్గాలు ఎంచుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. శుక్రవారం పట్టణకేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ రంజని ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎమ్.డి.బాబా షరీఫ్, సుల్తాన్ రాజు, పోలోజు శ్రీధర్‌బాబు, కాంప్లెక్స్ యజమాని గోశిక కరుణాకర్, షాపు యజమానులు పొట్టబత్తిని సురేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

గృహహింస నిరోధక చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

- సార్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



ప్రజలు గృహహింస చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సార్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల అన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సార్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా మహిళలు గృహహింస గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 181కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ మహిళలపై ఆడపిల్లలపై హింసను తగ్గించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. ఎస్సై భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబాలు లేకపోవడంతో యువకులలో ఓపిక సహనము లేకపోవడంతో గృహహింస కేసులు ఎక్కువ నమోదు అవుతున్నట్లు తెలిపారు. సమాజంలో స్త్రీలను గౌరవించాలని స్త్రీల పట్ల ఎవరు అసభ్యకరంగా ప్రవర్తించవద్దని నేటి సమాజంలో గృహ హింస కేసులు పెరుగుతున్నట్లు యువకులు గృహహింస కేసులు చిక్కుకొని జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ సైదులు, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ లావణ్య సార్ సంస్థ సిబ్బంది సరిత, స్వరూప, రాకేష్ , స్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో అదనపు కలెక్టర్ పర్యటన

నవతెలంగాణ-రాజాపేట

యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వీరారెడ్డి శుక్రవారం రాజపేట మండలంలో చిన్న మేడారం దేవాలయాన్ని సందర్శించారు. ఆ తర్వాత రాజపేట గ్రామ పంచాయతీలో రికార్డులను పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. చారిత్రాత్మక గడికోటను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజపేట గ్రామపంచాయతీలోని పూర్తి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏడు రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక అధికారి దినకర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డిలను అభినందించారు. తగు సూచనలు ఇచ్చారు. అతని వెంట ఎంపిడిఓ కూతల నాగవెని, ఎంపిఓ దినకర్, పంచాయతి కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డిలు ఉన్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలను ఎదుర్కోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)



విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలను ఎదుర్కోవాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వనం రాజు, రాఘవభారతి గ్రంథాలయ అధ్యక్షులు వంగాల రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కూరెళ్ల, పల్లెర్ల గ్రామాలలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ, రాఘవభారతి గ్రంథాలయం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో అందరూ కూడా చైతన్యవంతంతో, విద్యార్థి జీవిత ప్రయాణాన్ని కొనసాగించాలని, విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టి వారిలోని ప్రతిభను వెలికి తీయడం కోసమే ఈ టాలెంట్ టెస్ట్ లు ఉపయోగపడతాయని వారన్నారు. టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకుడు ఈర్ల రాహుల్, రాఘవభారతి గ్రంథాలయ కమిటీ సభ్యులు కాటం నరేశ్, వంగాల శ్రవణ్, కొంపెల్లి వెంకటేష్, మహ్మద్ నయీమ్, సిద్ధిక్, సురేష్, , ప్రభాస్ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సమ్మక్క సారలమ్మ జాతర



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక, ఆలేరు పట్టణ సరిహద్దుల్లో వెలిసిన సమ్మక్క, సారలమ్మల జాతర గత మూడు రోజుల నుండి అంగరంగ వైభవంగా నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం సారలమ్మ గద్దెకు చేరగా, గురువారం సమ్మక్క గద్దెకు చేరుకుంది. సమ్మక్క, సారలమ్మ వెంచర్ నిర్వాహకులు సబితరెడ్డి ఆధ్వర్యంలో జాతర జరుగుతుండగా, భక్తులు కొలువుతీరిన అమ్మవార్లకు నిలువెత్తు బంగారం, ముక్కులు మొక్కుకున్న విధంగా తల్లులకు అప్పజెప్పారు. గోవిందరాజు, పగిడిద్ద రాజులకు విగ్రహాలను కొలువు తీర్చారు. అమ్మ వార్లకు సబితా రెడ్డి ఆధ్వర్యంలో శేషాద్రి నాయుడు శ్రీధర్ బాబులు నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రాంగణం చుట్టూ మొత్తం మేడారం తరహాలో టెంట్లు, నిటీ సదుపాయం ఏర్పాటు చేశారు. విక్రయ దుకాణాలు ఏర్పడ్డాయి. నిర్వహిస్తున్నారు.21, 22 , 23 ,24 తేదీలలో జాతర జరగనుంది. బుధవారం నుండి ప్రారంభమైన సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా బుధవారం సారలమ్మ, పడిగిద్దరాజు గద్దలపై కొలువుదీరగా, గురువారం మధ్యాహ్నం వనదేవతలు, సాయంత్రం సమ్మక్క భక్తుల కొలాహలము మధ్య గద్దెలపై డప్పు చప్పులతో వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లగా దేవతలు కొలువుదీరారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకురాలు సబితా రెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మల దర్శనం కొరకు ప్రతిఏటా భక్తుల రాక పెరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని పలు మండలాలతో పాటు హైదరాబాదు, వరంగల్ జనగామ జిల్లాల నుండి భక్తులు వస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-రామన్నపేట

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో ఈనెల 25న నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగాజాబ్ మేళాను నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు నోముల ప్రవీణ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం నిర్వహిస్తున్న జాబ్‌మేళా ద్వారా సుమారు 5వేల మంది నిరుద్యోగులకు 65 పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. 18-35 వయస్సు గలవారు అర్హులని, 0 నుండి పీజీ వరకు చదువుకున్న విద్యార్థులు ఈ జాబు మేళలో పాల్గొని ఉద్యోగం పొందే ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రేపు సీనియర్ కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈ నెల 25వ తారీకున వలిగొండలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల క్రీడా మైదానంలో యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ క్రీడాకారుల (పురుషుల) కబడ్డీ జట్టును ఉదయం 11 గంటలకు జట్టు ఎంపిక చేయడం జరుగుతుందని కబడ్డీ క్రీడల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పూల నాగయ్య ఆలేరు పట్టణంలో శుక్రవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు 85 కిలోల లోపు బరువు కలిగి ఉండాలని, ఆధార్‌కార్డుతో రావాలని కోరారు. జిల్లా జట్టుకు సెలెక్ట్ అయిన క్రీడాకారులు మార్చ్ 2, 3,4 తేదీలలో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని పైలాన్ కాలనీలో జరుగు రాష్ట్రకబడ్డీ క్రీడ పోటీలలో పాల్గొంటారని వివరించారు. మరిన్ని వివరాలకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్ ని(9912765695) ఫోన్ నెంబర్లు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుర్చీల వితరణ

నవతెలంగాణ-భువనగిరి



రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలలో చిన్నపిల్లలు కూర్చునే కుర్చీలను రెండు సెంటర్లకు శుక్రవారం అందించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో 10కుర్చీలు, తాతనగర్ అంగన్వాడీ కేంద్రంలో 20 కుర్చీలు అందజేశారు. రోటరీ క్లబ్ నుంచి ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నందుకు అంగన్వాడీ టీచర్లు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్షులు పడమటి జగన్మోహన్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ చిన్న లక్ష్మణ్, కోశాధికారి వేమూరి అశోక్ కుమార్, మాజీ అధ్యక్షులు పెద్దలు మంచి కంటి వెంకటేశం దేవేందర్ చారి, కిషన్ జి హరి, రవీందర్, వేణు మాధవ్, మల్లారెడ్డి, మధు, అంగన్వాడీ టీచర్లు నవత, బాలమణి, అరుణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నూతన పాలకవర్గం సన్మానం



నవతెలంగాణ-చౌటుప్పల్

పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నూతన పాలకవర్గం శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైద్రాబాద్‌లోని తన నివాసగృహంలో కలిసి ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానన్నారు. అనంతరం దేవాలయకమిటీ ఛైర్మన్ బొబ్బిళ్ల మురళిని పూలమాలలు, శాలువాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కాంగ్రెస్‌పార్టీ బ్లాక్, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహగౌడ్, దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, పోలోజు శ్రీలతశ్రీనివాస్‌చారి, తూర్పాటి నర్సింహ, కాంగ్రెస్ నాయకులు రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

మల్లయ్యకు టీజేయూ సభ్యుల పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, తోట మల్లయ్యకు ఇటీవల బైపాస్ సర్జరీ చేసుకుని, ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనని, శుక్రవారం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్, జిల్లా కమిటీ సభ్యులు కలిసి, పరామర్శించి, ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకొని, మల్లయ్యకు మనోధైర్యాన్ని కల్పించారు. త్వరగా కోలుకోవాలని భగవంతున్ని వేడుకున్నారు. పరామర్శించిన వారిలో బోడ నరేష్, చింత కింది కృష్ణ, చింతకింది వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

అనుమానాస్పదంగా ఐదుగురు మహిళలు

- తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసిన పోలీసులు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ రమేశ్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా విలేకర్లకు ఆయన వివరాలు వెల్లడించారు. యాదగిరిగుట్ట మండలం దాతర్పల్లిలో అనుమానాస్పదంగా ఐదుగురు మహిళలు తిరుగుతున్నారని పోలీసులకు సమాచారం వచ్చింది. వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించాం.వారి వివరాలను పరిశీలించగా వారందరూ గజ్వేల్ టౌన్ కి సంబంధించిన వారు. తక్కువ మొత్తంలో డబ్బులు అధిక వడ్డీలకు ఇచ్చి తిరిగి వసూలు చేసుకునే వాళ్లని తెలిసింది. కండెల జ్యోతి, జగన్నాథం నాగమ్మ, పోలే యశోద, జగన్నాథం జ్యోతి, జగన్నాథం నాగమ్మలుగా తెలిసింది. వీరిని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముందు 109 సి ఆర్ పి సి కింద బైండోవర్ చేశాం. ఇలాగే ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే సమాచారాన్ని పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే లాస్యనందిత మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆమె మృతిపట్ల మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. లాస్య నందిత తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచి కంటోన్మెంట్ నియోజవర్గ ప్రజల మనసును చూరగొన్నారని అన్నారు. లాస్య నందిత కుటుంబానికి ప్రగాఢ సానుబూతి తెలిపారు. తన తండ్రి సాయన్న చనిపోయిన బాధ నుండి కోలుకోకముందే చిన్నవయసులోనే లాస్య మరణించడం బాధాకరమని రాజగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | ఫిబ్రవరి 24. 2024 | www.navatelangana.com

చల్లూరు చిన్న మేడారంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం చల్లూరు యాదాద్రి మేడారం, చిన్న మేడారం సమ్మక్క సారలమ్మను శుక్రవారం బిజెపి నాయకులుదర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గద్దెల వద్ద పూజలు చేయగా నిర్వాహకులు సత్కరించారు. సమ్మక్క సారలమ్మలు జగజ్జనులనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, వట్టిపల్లి శ్రీనివాస గౌడ్, పడాల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, రాజపేట ఎంపీటీసీ సభ్యులు దాచేపల్లి రాజు, రాజపేట మండల పార్టీ అధ్యక్షులు కాయతి బాల్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మాధురి చంద్ర, బింగి శ్రీనివాసులు, శంకర్, సిద్ధులు ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అరవిందో జూనియర్ కళాశాల చైర్మెన్ బత్తుల శంకర్ తెలిపారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని అలరించాయి. సాంస్కృతిక నృత్యాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చిలివేరు దుర్గయ్య, కరస్పాండెంట్ వల్లమల్ల రాజశేఖర్, నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.విష్ణుకుమార్, డైరెక్టర్లు శ్రీనివాస్, మల్లేశ్, కట్టెల లింగస్వామి, అధ్యాపకులు అంజయ్య, కడగంచి రాములు, శీనప్ప, లింగయ్య, చంద్రశేఖర్, మహేశ్, నాగలక్ష్మీ ప్రియాంక, మాధురి, కల్యాణి, శ్రీదేవి, సౌభాగ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎవరి ప్రయత్నాలు వారివే..!

- చైర్మెన్ 'పదవి' ఎవరికి వరించునో..?
- మిర్యాలగూడ మార్కెట్ కమిటీకి తీవ్ర పోటీ
- చైర్మెన్ పదవికి పక్షం మంది ఆశావహులు
- అవకాశమివ్వాలంటున్న జనరల్, ఎస్సీ, బీసీ నాయకులు
- మంత్రులు, ఎమ్మెల్యే చుట్టూ ప్రదక్షిణలు
- కోడ్ కూయకముందే భర్తీ అయ్యేనా...?



నవతెలంగాణ-మిర్యాలగూడ

పదేండ్లపాటు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నేతలకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ రావడంతో ఆశలు చిగురించాయి. మిర్యాలగూడ ఎమ్మెల్యేగా బత్తుల లక్ష్మారెడ్డి గెలవడంతో పాటు రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడంతో నామినేటెడ్ పదవులపై నాయకులు ఆశలు పెంచుకున్నారు. నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. మార్కెట్ కమిటీల పాలకవర్గాలను నియమించుకోవాలని ప్రభుత్వ సూచించి ఆయా మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్ కేటాయించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోనే అతిపెద్ద రెండో మార్కెట్ గా పేరుందిన (అవంతిపురం) మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా మిర్యాలగూడ మార్కెట్ కమిట చైర్మెన్ పదవికి జనరల్ మహిళగా రిజర్వేషన్ చేసింది. దీంతో నాయకుల్లో ఆశావాహుల్లో ఆశలు చిగురించాయి. రాష్ట్రంలోని అతిపెద్ద మార్కెట్ తో పాటు పేరుందిన మార్కెట్ గా ఉండడంవల్ల చైర్మెన్ పదవిని దక్కించుకునేందుకు ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మంత్రులు ఎమ్మెల్యే చుట్టూ ప్రదక్షణలు చేస్తూ వారి ఆశీస్సులు కోసం నానా తంటలు పడుతున్నారు. ఈ పదవి కోసం జనరల్ నాయకులతోపాటు ఎస్సీ బీసీ నాయకులు కూడా పోటీ పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్నామని తమకు అవకాశం కల్పించాలని వేడుకుంటున్నారు. చైర్మెన్ పదవికి తీవ్ర పోటీ నెలకొనడంతో అభ్యర్థులను ఎంపిక చేయడంలో ప్రజా ప్రతినిధులకు తలనొప్పిగా మారింది. మంత్రులు ఎమ్మెల్యేల ఆశీస్సుల కోసం ఆశవహులు ప్రదక్షణలు చేస్తుండగా ఎంపిక చేయడం కత్తి మీద సాముగా మారింది.కానీ ఇప్పటివరకు ఎవరిని ఎంపిక చేయలేదని సమాచారం. ఎవరు అడిగిన చేద్దాం చూద్దాంలే అంటూ నాయకులను నొప్పించకుండా దాటవేస్తున్నట్లు సమాచారం. కాగా పార్లమెంట్ ఎన్నికల కోడ్ మార్చి రెండో వారంలో రానున్నడంతో ఆలోపు మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తారా లేదా అని చర్చ జోరుగా నడుస్తుంది.

చైర్మెన్ పదవికి పక్షం మంది పోటీ

మిర్యాలగూడ మార్కెట్ చైర్మెన్ పదవికి లక్ష మందికి పైగా పోటీ పడుతున్నారు. చైర్మెన్ జనరల్ మహిళా కాగా ఆ పదవిని సతులకు ఇప్పించేందుకు పతులు పైరవీలు మొదలు పెట్టారు. ప్రధానంగా గతంలో జడ్పిటిసి గా పోటీ చేసి ఓడిపోయిన గాయం ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, ఎంపిటిసిలు ఆవుల రజిత దేవేందర్ రెడ్డి, రత్నకుమారి చలపతిరావు, నాగలక్ష్మి జగ్గారెడ్డి, ఆవుల బక్కా రెడ్డి, శంకర్ రెడ్డి, దైద సంజీవరెడ్డి, ఎస్సీ వర్గం నుంచి బెజ్జం సాయి తో పాటు మరికొంతమంది ప్రధానంగా పోటీ పడుతున్నారు. చైర్మెన్ పదవి అవకాశం తమకు ఇవ్వాలని ఎమ్మెల్యే, మంత్రులు, మాజీ సీఎల్పీ నేతలకు విన్నవించుకున్నట్లు సమాచారం. చివరికి ఎమ్మెల్యే సూచించిన వ్యక్తికే చైర్మన్ పదవి వరించనుండడంతో ఆయన ఆశీస్సుల కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఎమ్మెల్యే ఇప్పటివరకు ఎవరి కూడా హామీ ఇవ్వలేదని, ఎవరు వెళ్లి అడిగిన చేద్దాంలే.. చూద్దాంలే అని చెప్తూ ఎవరిని నొప్పించకపోవడంతో తమకే పదవి వస్తుందని ఆశతో ఉన్నారు. చైర్మెన్ పదవి జనరల్ మహిళలకు కేటాయించడం వల్ల వైస్ చైర్మెన్ పదవిని తమ సామాజిక వర్గానికి కేటాయించాలని ఎస్సీలు, బీసీలు పట్టుబడుతున్నారు. గత ప్రభుత్వం మాదిరి కాకుండా ఈసారి చైర్మెన్ పదవి మా మండలం వారికి ఇవ్వాలని మిర్యాలగూడ, వేములపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల నాయకులు పోటీపడుతున్నారు. డైరెక్టర్ పదవిలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయాలని పలువురు సామాజిక వర్గాల నాయకులు కోరుతున్నారు.

కోడ్ కూయకముందే పాలకవర్గం భర్తీ అయ్యేనా...?

పార్లమెంటు సాధారణ ఎన్నికల కోడ్ కు ఇంకా 15 రోజులు గడువు ఉంది. మార్చి రెండో వారంలో ఎన్నికల కోడ్ వస్తుందని రాజకీయ నాయకులు అభిప్రాయపడుతుండడంతో ఆలోపు మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం చేస్తారా లేదా అనే చర్చ జోరుగా నడుస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కొన్ని మార్కెట్ కమిటీలకు ఇప్పటికే పాలకవర్గాన్ని నియమించిన కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన మార్కెట్లో కూడా కమిటీలు నియమించాలని తీవ్ర కసరత్తు చేస్తున్నది. త్వరలోనే అన్ని మార్కెట్లకు కమిటీని నియమిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొనడంతో ఆశవహుల్లో ఆశలు చిగురించాయి. ఎన్నికల కోడ్ రాకముందే కమిటీలను నియమించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా, పదవులను దక్కించుకునేందుకు నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ వస్తే మరో మూడు నెలలు వేచి ఉండాల్సి వస్తుందని, కోడ్ కు ముందే కమిటీని నియమించాలని పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు మంత్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. కానీ పోటీ తీవ్రంగా ఉండడం వల్ల ఎవరికి అవకాశం ఇచ్చిన మిగిలిన వారు నిరాశ గురై పార్లమెంటు ఎన్నికల్లో సహకరించారనే ఉద్దేశంతో కాలం దాటా వేస్తున్నట్లు సమాచారం. కానీ వెంటనే ఎవరికో ఒకరికి అవకాశం కల్పించి మిగిలిన వారికి భుజిగించితే సరిపోతుందని, కాలం దాటవేయడం వల్ల ఉపయోగం ఉండదని పలువురు నాయకులు పేర్కొంటున్నారు. కోడ్ కు ముందే కమిటీని భర్తీ చేస్తారా...లేదా చూడాలి.

నేడు విగ్రహా ప్రతిష్ట మహోత్సవం

- హాజరుకానున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు బీఎల్ఆర్, జైవీర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలంలోని చిల్లాపురం శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఈనెల 24,25,26 వ తేదీలలో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, ప్రముఖ రైస్ మిల్లర్ సాతునూరి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ మండల పరిధిలోని చిల్లా పురం గ్రామంలో నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవస్థానం గణపతి కీర్తి ధ్వజ విగ్రహ యంత్ర ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాలను శనివారం నాడు వేద పండితులు అనుమల వెంకటేశ్వర శర్మ, శరత్ కుమార్ శర్మల పర్యవేక్షణలో శని, ఆది, సోమవారాలలో అత్యంత వైభవోపేతంగా ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. శనివారం ఉదయం మంగళ వాయిద్యాలతో గోపూజ, వేద స్వస్తి, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం కార్యక్రమాలతో పాటు సాయంత్రం అగ్ని మధనం, వాస్తు మండపారాధన, వాస్తు హెూమం అనంతరం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. 26వ తేదీ జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జిల్లా ఎస్పీ చందన దీప్తి, మిర్యాలగూడ ఆర్డీవో బి చెన్నయ్య, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర రైసుమిల్లర్స్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ ల తోబాటు పట్టణ ప్రముఖ వ్యాపారస్తులు, గ్రామ పెద్దలతో పాటు ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు, దాతలు హాజరు అవుతారని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షులు సాతునూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి అనుముల శ్రీనివాస్ రెడ్డిలు కోరారు.

ఎన్ఎస్ఎస్ నూతన వాలంటీర్లకు అవగాహన



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన వాలంటీర్స్‌కి జాతీయ సేవా పథకం యొక్క ప్రాముఖ్యత గురించి కళాశాల ప్రిన్సిపాల్, చైర్మెన్ ఆకుల రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ముఖ్య అతిథైన సతీష్ కుమార్ కోరే వాలంటరీలకు అవగాహన కల్పించారు. అనంతరం షీల్డ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆకుల రవి, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ రమణారెడ్డి, సతీష్ కుమార్, డాక్టర్ నీలకంఠం శేఖర్, డాక్టర్ స్వప్న, కళాశాల వాలంటీర్స్ పాల్గొన్నారు.

నిందితునిపై పోక్సో కేసు

నవతెలంగాణ-వలిగొండరూరల్

బాలికను కిడ్నాప్ చేసిన ఘటనలో నిందితుని అదుపులోకి తీసుకొని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి చౌటుప్పల్ కోర్టులో జడ్జి ముందు హాజరపరిచి నిందితున్ని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై మహేందర్ లాల్ శుక్రవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.మండల పరిధిలోని అరుర్ గ్రామానికి చెందిన బండారు రాజు అనే వ్యక్తి మైనర్ బాలికను కిడ్నాప్ చేశాడని బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. కిడ్నాప్ కేసులో తప్పించుకుని తిరుగుతున్న నిందితుడు బండారు రాజును జనగాం జిల్లాలోని ఎర్రగొల్లపాడు గ్రామంలో పోలీసులు అరెస్టు చేసి చౌటుప్పల్ కోర్టులో హాజరు పరచగా జడ్జి ఇచ్చిన ఆదేశాల మేరకు నిందితునిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

నేడు యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు బట్టి విక్రమార్క రాక

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్లలో ఏర్పాటు చేస్తున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శనివారం సందర్శించనున్నారు. జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ఉదయం ప్రత్యేక హెలికాప్టర్లో యాదాద్రి పవర్ ప్లాంట్ వద్దకు చేరుకుంటారు. ప్రాజెక్టు పురోగతి పనులను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం తిరిగి ప్రత్యేక హెలికాప్టర్లో హైదరాబాద్ వెళ్ళిపోతారు. భట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా దామరచర్ల మండలంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా శుక్రవారం జరగాల్సిన భట్టి విక్రమార్క, మంత్రుల పర్యటన అనివార్య కారణాల రీత్యా వాయిదా పడింది.



రైతులపై పోలీసుల దాడిని ఖండిస్తున్నాం

నవతెలంగాణ-మర్రిగూడ

హర్యానా రాష్ట్రంలో రైతులపై పై పోలీసుల చేత బిజెపి ప్రభుత్వం చేపట్టిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని మేటి చందాపురం గ్రామపంచాయతీ పరిధిలో సిఐటియు,రైతు సంఘం ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వానికి నిరసన తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడారు.రైతు చట్టాలను రద్దు చేసిన బిజెపి ప్రభుత్వం రైతాంగ సమస్యల పరిష్కరించకుండా ఇలాంటి దాడులకు పాల్పడడం సిగ్గుచేటని పేర్కొన్నారు.హర్యానాలో జరిగిన దాడిలో శుభకరం సింగ్ అనే రైతు మరణించడం జరిగిందని,ఆయన మరణానికి బిజెపి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.శుభకరం సింగ్ కుటుంబ సభ్యులకు 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా సదుపాయం, దాడిలోని క్షతగాత్రులకు 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం బిజెపి ప్రభుత్వం అందజేయాలని డిమాండ్ చేశారు.కార్మికులను,రైతులను చిన్నచూపు చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు గిరి వెంకటయ్య, పదం రాములు,యాదయ్య,బొల్లోజు యాదాచారి,ఏరుకొండ లచ్చయ్య,ఊరి పక్క నరసింహ,ఊరు పక్క బిక్షమయ్య, దొడ్డి రఘు,యనమల కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

- ఎస్పీ చందనా దీప్తి
- పీడీఎస్ బియ్యం నిల్వచేసిన నిందితుడు అరెస్ట్



నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రజా సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ చందనా దీప్తి శుక్రవారం హెచ్చరించారు. శుక్రవారం నమ్మదగిన సమాచారం మేరకు నల్గొండ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది సమన్వయంతో నార్కట్ పల్లి పరిధిలో గల ధనలక్ష్మి రైస్ మిల్ ఎదురుగా దోసపాటి వేణు తండ్రి నర్సయ్య నార్కట్ పల్లికి చెందిన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 43 బస్తాల్లో 20 కింటాల్ పీడీఎస్ బియ్యం ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలైన గంజా,జూదం బెట్టింగ్,అక్రమ పీడీఎస్ రైస్ రవాణా, లాంటి వాటిని అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్ డ్రైవ్ లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామని అన్నారు. పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పక్కదారి పట్టించిన, ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ లాంటి నేరాలు అలవాటుగా చేస్తున్న వారి పై పిడి ఆక్ట్ చట్టం నమోదు చేస్తామని అన్నారు.అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయడం కోసం నిరంతరం స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఎస్సీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1 శిక్షణ

- ఒక్కస్టడీ సర్కిల్లో 100 మందికి కోచింగ్
- పరీక్ష ద్వారా అభ్యర్థుల ఎంపిక
- మార్చి 10న పోటీ పరీక్ష
- ఎంపికైన అభ్యర్థుల మొబైల్‌కు సమాచారం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

రాష్ట్రంలోని 12 జిల్లా కేంద్రాల్లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1, ప్రభుత్వంచే భర్తీ చేయబడే ఇతర ఉద్యోగాల పోటీపరీక్షల శిక్షణ కోసం నోటిఫికేషన్‌ను ఆ శాఖ డైరెక్టర్ సి. శ్రీధర్ శుక్రవారం విడుదల చేశారు. ఒక్కొక్క స్టడీ సర్కిల్ నందు 100 మందికి రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందులో ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 15 శాతం సీట్లు ఉంటాయి. మొత్తంగా 33 శాతం సీట్లు మహిళలకు, 5 శాతం సీట్లు వికలాంగులకు రిజర్వ్ చేయబడ్డాయి. భోజనం, వసతి, ఉత్తమ ఫ్యాకల్టీతో శిక్షణ, స్టడీ మెటీరియల్స్, డిజిటల్ క్లాసులు, రెఫరెన్సుకై వందలాది పుస్తకాలు, నిరంతర మూల్యాంకన కోసం వారాంతపు పరీక్షలు మొదలగునవి కలిగిన ఈ శిక్షణ ఐదు నెలలపాటు కొనసాగుతుంది. ఈ స్టడీసర్కిల్‌లో ప్రవేశం కోసం ఎంపిక, పోటీ పరీక్ష ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. స్టడీ సర్కిల్ వెబ్సైట్ sstudycircle.co.in నందు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మార్చి 6 దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పరీక్ష హాల్ టికెట్లు మార్చి 7వ తేదీ నుంచి అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. పోటీ పరీక్ష మార్చి 10 ఉదయం 11.00 గంటలు నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు స్టడీసర్కిల్స్ ఉన్న జిల్లా కేంద్రాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 18 నుంచి మొదలై 17 ఆగస్టున ముగుస్తుందని తెలిపారు. ఎంపిక అయినవారికి, అట్టి సమాచారం వారి మొబైల్ కి ఫోన్ ద్వారా, మెసేజ్ ద్వారా వాట్సాప్ ద్వారా తెలియజేయనున్నట్లు తెలిపారు.

కవాల్సిన పత్రాలు..

కులం, ఒక సంవత్సరం నిండనటువంటి ఆదాయం పత్రం, డిగ్రీ మేమో, వయసును తెలిపే పదో తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్, అంగవైకల్యం ధ్రువపత్రం (వర్తించేవారికి మాత్రమే)తో దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 8465035932, 9603167257, 9010895239 ను సంప్రదించవచ్చు. సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. శ్రీనివాస్ (ఎస్సీ వెల్ఫేర్ అధికారి) రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉచిత కోచింగ్ సౌకర్యాన్ని నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. నిరుపేదలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

నవీన్ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మండల కేంద్రంలోని మిషన్ భగీరథ పంప్ హౌస్‌లో ఆపరేటర్‌గా పనిచేస్తున్న కస్తురాజు నవీన్ రాఘవ ఏజెన్సీ, రాఘవ ఏజెన్సీ యాజమాన్య వేధింపులు తాళలేక మానసిక వేదనకు గురై విధులు నిర్వహిస్తూ అదే ప్లాంట్‌లో పిల్లరుకు ఉరేసుకొని చనిపోవడం బాధాకరమని సీఐటీయూ జిల్లా నాయకులు అద్దంకి నర్సింహ్మా, భీమగాని గణేష్ తెలిపారు. చనిపోయిన నవీన్ కుటుంబానికి ప్రభుత్వం బాధ్యత వహించి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం చనిపోయిన నవీన్ మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్లాంట్ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డి కొండారం గ్రామనివాస అయిన కస్తురాజు నవీన్ చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న కార్మికులపై అధికారుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని వెంటనే ప్రభుత్వం స్పందించి రాఘవ ఏజెన్సీ యజమాన్యంపై చర్యలు తీసుకొని నవీన్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మన్నెం బిక్షం, మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా నాయకులు కురతల సైదులు, సిఐటియు నాయకులు పాలడుగు చంద్రయ్య, మైనం శివకుమార్, రాంబాబు, కొండల్, చంద్రారెడ్డి, సతీష్, శ్రీను, జలంధర్, శివ, యుగేంధర్, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరా పైప్‌లైన్‌కు నల్లాలు బిగించుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పట్టణంలో ఇండ్లకు మిషన్ భగీరథ మంచినీటి సరఫరా పైప్‌లైన్‌కి నల్లాలు బిగించుకోవాలని కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరా పైపులైనుకు నల్లాలు బిగించుకోకపోవడం వల్ల త్రాగునీరు వృధాగా పోతుందని అన్నారు. మరోవైపు త్రాగునీరు లేక చాలా కుటుంబాలు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. నీటి సరఫరా పైప్ లైన్ కి మూడు రోజుల లోపల నల్లాలు బిగించుకోవాలని, లేనియెడల అట్టి నల్ల కనెక్షన్లు తొలగించబడతాయని తెలిపారు.

అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

అంగరంగ వైభవముగా యాదగిరిగుట్ట పాతగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం శుక్రవారం నిర్వహించారు. బ్రహ్మోత్సవములలో రాధారూడుడైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారలను దర్శించిన జన్మరాహిత్యము కలుగునని రథోత్సవ వైభవం తెలియజేస్తున్నది. సర్వాంగ సుందరముగా, రంగు రంగు వస్త్రములతో, పుష్పములతో అలంకరించిన రథములో శ్రీ స్వామివారిని, అమ్మవారలను వేంచేపు చేసి అంగరంగ వైభవముగా తిరువీధులలో ఊరేగింపు వేడుక నిర్వహించారు. శరీరాన్ని రథముగా ఆత్మను రథికునిగా కఠోపనిషత్తు, భగవద్గీతలు అభివర్ణించాయి. రథోత్సవం కేవలం ఒక ఉత్సవం కాదని, ఇది ఒక ఆధ్యాత్మిక విశేషోత్సవమని దీని ద్వారా తెలుస్తున్నది. దేవ దేవుడేక్కెనదే దివ్య రథము, మావంటివారికెల్లా మనోరథము అని రథోత్సవము గురించి అన్నమాచార్య కీర్తించినారు. తిరువీధులలో నడయాడే వేడుక భక్తులకు నయనానందకరముగా, చరా చర ప్రాణకోటికి ప్రసన్నతను కలిగించుచున్నది. భక్తుల మనోరథమును నెరవేర్చు ఈ రథోత్సవ వేడుక ఎంతో మహిమాన్వితమైనది.

జనావాసాల్లో జింక పరుగులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

అమ్రాబాద్ ఫారెస్ట్ రేంజ్ లోని నాగార్జునసాగర్ ఏకో ఫారెస్ట్ అర్బన్ పార్కు నుంచి ఒక జింక రోడ్డెక్కింది.శనివారం ఉదయం పైలాన్ కాలనిలో బైపాస్ సమీపంలో చెంగుచెంగున జింక పరుగులు పెట్టింది.జింకను పట్టుకునేందుకు ఫారెస్ట్ అధికారులు జింకను పట్టుకునేందుకు పరుగులు పెట్టారు. హుషారుగా పరుగెడుతున్న జింకను చూసి స్థానికులు, రోడ్డున వెళ్లే ప్రయాణికులు తమ మొబైల్ కెమెరాల్లో బంధించారు. అరణ్యంలో ఉండాల్సిన జింకలు రోడ్లపై రావడాన్ని కారణం అటవి శాఖ అధికారుల నిర్లక్ష్యంతో పాటు సంరక్షణ లోపంతో వన్యప్రాణులు కాస్తా రోడ్డుపైకి వచ్చేస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏదైనా వాహనం కింద పడితే పరిస్థితి ఏంటీ అని వన్య ప్రాణా సంరక్షకులు నెట్టింటా ప్రశ్నలు గుప్పిస్తున్నారు. గతంలో కూడా రోడ్లపై వచ్చి కుక్కల దాడిలో రెండు జింకలు మృతి చెందిన విషయం తెలిసిందే.ఈప్పటికైనా అటవీశాఖ అధికారులు జింకల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు,జంతు ప్రేమికులు కోరుతున్నారు.

జింకలు కనిపిస్తే సమాచారం సమాచారం అందించాలి : ఎఫ్ఆర్వో రాఘవేంద్రరావు

ఎండాకాలం కావడం ఫారెస్ట్ లో కొంత మేరకే గ్రీనరీ ఉండటంతో అడివిలో అన్ని రాళ్లు కావడంతో వాటికి మేత దొరకక జింకలు అడివి దాటి పొలాల్లోకి వెళ్తున్నట్లు సమాచారం ఉందని ఇట్టి విషయంలో గ్రామస్తులు సహకరించి పిచ్చి కుక్కలను తొలగించి పంట పొలాల్లో టిఆర్ఎస్ నాయకులు కాపాడు చూసిన వెంటనే తమకు సమాచారం ఇస్తే తగులు చర్యలు తీసుకొని వాటిని సంరక్షించేందుకు శాశ్వత కృషి చేస్తామని తెలిపారు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాఘవేంద్రరావు

కళాశాల ప్రిన్సిపాల్‌గా మారం వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా మారం వెంకట రమణారెడ్డిని నియమిస్తూ రిజిస్టర్ ఆచార్య అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. డా మారం వెంకట రమణారెడ్డి కాంట్రాక్ట్ అధ్యాపకుడిగా చేరి అంచలంచలుగా ఎదుగుతూ కళాశాల ప్రిన్సిపాల్ స్థాయికి ఎదిగిన క్రమం అత్యంత స్ఫూర్తిదాయకం. ఉస్మానియా పరిధిలో నడిచిన పీజీ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకుడిగా చేరిన వెంకటరమణారెడ్డి విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందిన తర్వాత జరిగిన నియామకాల్లో శాశ్వత అధ్యాపకుడిగా నియమింపబడి అనేకమైన పదవులను నిర్వహించి తన ప్రతిభను నిరూపించుకున్నారు. విశ్వవిద్యాలయానికి దీర్ఘకాలం పౌర సంబంధాల అధికారిగా హాస్టల్స్ డైరెక్టర్గా టూరిజం మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గా మేనేజ్మెంట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా యూనివర్సిటీ డెవలప్మెంట్ ఆఫీసర్ గా అనేకమైన పదవులను సమర్థవంతంగా నిర్వహించారు. తన నియామక పత్రాన్ని ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి చేతులమీదుగా అందుకొని వారికి కృతజ్ఞతలు తెలిపారు. తమ సహచరుని కళాశాల ప్రిన్సిపాల్ గా నియమించడం పట్ల తోటి అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి సహకారంతో గ్రామాలభివృద్ధి



నవతెలంగాణ-పాలకీడు

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, ఎంపీపీ గోపాల్ నాయక్, జడ్పిటిసి మోతిలాల్, ఎంపీటీసీలు స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని ఎల్లాపురం, సజ్జాపురం గ్రామాలలో రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎన్ఆర్జీఎస్ నిధుల నుండి 5 లక్షలు, మండల పరిషత్ అభివృద్ధిని నుండి రెండు లక్షలతో తమ గ్రామంలో రోడ్లు నిర్మిస్తున్నట్లు, శూన్యపహాడ్ ఎంపీటీసీ రమావత్ కవిత నిమ్మ నాయక్ తెలిపారు. తమ ప్రభుత్వం అధికారులకు వచ్చిన అతి కొద్ది రోజుల్లోనే, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు గోపాల్ నాయక్ తెలిపారు. మండల ప్రజల పక్షాన మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, తీగల శశి రెడ్డి, కార్యదర్శి రావుల నరేందర్ యాదవ్,గ్రామ పార్టీ అధ్యక్షులు కేశ్య నాయక్ , వస్య నాయక్,రతన్ సింగ్, ఈట,భాలు మాజీ ఉపసర్పంచ్ సపవత్ రాము,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముత్తమ్మకు నివాళులర్పించిన దైద రవీందర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్




కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్ మాతృమూర్తి జడల ముత్తమ్మ దశదిన కార్యక్రమం సందర్భంగా ఆమె చిత్రపటానికి శుక్రవారం ఆ పార్టీ నాయకులు దైద రవీందర్ ,చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు కరెంటు సరఫరా చేయాలి

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని అంగన్వాడీ కేంద్రాలకు కరెంటు సరఫరా చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మండల వ్యాప్తంగా 49 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని,49 అంగన్వాడీ కేంద్రాలలో 494 చిన్నారులు విద్యనభ్యసిస్తున్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో ఫ్యాన్లు లేని కారణంగా చిన్నారులు ఎండ వేడిని తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే అధికారులు స్పందించి అంగన్వాడీ కేంద్రాలకు కరెంటు సరఫరా చేసి,ఫ్యాన్ సౌకర్యం కల్పించాలని కోరారు.

3న పల్స్ పోలియో కార్యక్రమం

- ఐదేండ్లలోపు పిల్లలకు విధి గా పోలియో చుక్కలు వేయించాలి
- జిల్లాలో 154 895 చిన్నారులు.. 1070 పోలియో కేంద్రాలు
- కలెక్టర్ హరిచందన దాసరి



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

చిన్న పిల్లలు పోలియో వ్యాధిబారిన పడకుండా మార్చి 3 న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాలలో పు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ట్రాస్క్ ఫోర్స్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మార్చి 3 న ప్రత్యేకంగా ఏర్పాటు చేసే పోలియో కేంద్రాలలో 5 సంవత్సరాలలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, 3 వ తేదీ ఏదైనా కారణం చేత చుక్కలు వేయించుకోలేని వారికి 4,5 తేదీలలో ఇల్లిల్లు తిరిగి పోలియో బృందాలు పోలియో చుక్కలు వేస్తాయని తెలిపారు. నల్గొండ జిల్లాలో సుమారు లక్ష 54 వేల 895 మంది 5 సంవత్సరాలలోపు చిన్నారులు ఉన్నారని, వారందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు సైతం పిల్లలు పోలియో బారిన పడి వికలాంగులు కాకుండా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో చుక్కలు వేసేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 1070 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, అలాగే 4280 పల్స్ పోలియో బృందాలను నియమించామని, 107 మంది సూపర్వైజర్ల ను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేకించి పట్టణ ప్రాంతంలోని పల్స్ పోలియో బృందాలు మురికివాడల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అలాగే ప్రాంతాల నుండి వచ్చిన వారికి, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఫ్యాక్టరీల లో పని చేసే వారి పిల్లలు, ఇతర చోట్ల పని చేసే వారి 5 సంవత్సరాలలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జమీర్, సర్వేలేన్స్ మెడికల్ అధికారి డాక్టర్ ప్రశాంత్, జిల్లా టాస్కోర్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోదాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



కోదాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణ పరిధిలోని సుమారు 50 కోట్ల రూపాయలకు పై గా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ముందుగా పట్టణంలోని విజయవాడ హైవేను అనుకొని దుర్గాపురం, కోమరమండ వై జంక్షన్ ల వద్ద స్వాగత ఆర్చి నిర్మాణానికి కోటి రూపాయల పనులకు, శ్రీరంగపురం, బాలాజీ నగర్ లో 2 కోట్ల 86 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి, ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద కూడలి అభివృద్ధికి 50 లక్షల రూపాయలతో, చెరువు కట్ట సుందరీకరణకు 8 కోట్ల రూపాయలతో, శ్రీమన్నారాయణ కాలనీలో అమృత్ 2.0 పథకం కింద త్రాగునీటి కొరకు 25 కోట్ల 80 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని 18 వ వార్డులో 8 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను, ఆరో వార్డులో 4 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును , శ్రీమన్నారాయణ కాలనీలో 6 లక్షలతో నిర్మించిన పార్కు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని నిధులైన తీసుకువచ్చి మోడల్ పట్టణంగా తీర్చిదిద్ది ఒక ప్రణాళిక ప్రకారం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, ఆర్డీవో సూర్యనారాయణ, డీఎంహెచ్వో కోటాచలం,మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, నాయకులు చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, పార సీతయ్య,కౌన్సిలర్లు కర్రీ శివసుబ్బారావు,గంధం. యాదగిరి, షాబుద్దీన్, కట్టెబోయిన జ్యోతి, శ్రీనివాస్ యాదవ్,సుశీల రాజు, కోటిరెడ్డి, రమానిరంజన్ రెడ్డి, కందుల చంద్రశేఖర్, పుల్లారెడ్డి, డాక్టర్ సుబ్బారావు, శేషు, కమిషనర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటిని వెంటనే విడుదల చేసి పంటలను కాపాడాలి

నవతెలంగాణ-హుజూర్నగర్



సాగర్ నీటిని వెంటనే విడుదల చేసి ఆయకట్లోనే వరి పంటలను కాపాడాలని జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ హుజూర్నగర్ కోదాడ పరిధిలో ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోరు బావుల కింద సాగుచేసిన పంటలకు నీరందక ఎండిపోతున్నాయని సాగర్ నీటిని విడుదల చేయడంలో మరింత ఆలస్యం చేసినట్లయితే రైతులు పెద్ద ఎత్తున నష్టపోవలసి వస్తుందన్నారు ఇప్పటికే ఎకరాకు 30 వేల రూపాయలు ఖర్చు చేసి రైతులు రబీలో పంటలను సాగు చేశారన్నారు ఎన్ఎస్పి అధికారులు కాలయాపన చేయకుండా ఆయకట్టు పరిధిలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ప్రభుత్వానికి నివేదిక పంపాలని భారీ నేటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జోక్యం చేసుకొని నీటిని విడుదల చేయించి పంటలను కాపాడాలన్నార అదేవిధంగా గ్రామాలలో ఇప్పటికే తాగునీటి సమస్య ఏర్పడిందని అన్ని గ్రామాలలో ఉన్న చెరువులను నీటితో నింపినట్లైతే వచ్చే వేసవిలో కూడా మంచినీటి సమస్య రాకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అబ్దుల్ నబీ గుజ్జుల కొండారెడ్డి లింగారెడ్డి ధన మూర్తి కర్నాటి అంజిరెడ్డి సామల మట్టారెడ్డి భాస్కర్ జి సైదులు బిక్షం ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని చీకటిమామిడిలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ- మునుగోడు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుకుంటూ మునుగోడు మండలంలోని చీకటి మామిడి గ్రామంలోని రామాలయం వద్ద గ్రామస్తులు హెూమం నిర్వహించగా డిసిసిబి డైరెక్టర్ , మునుగోడు పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై హెూమం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో గత పది సంవత్సరాలుగా నియంత పాలనను అంతం చేసేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రశ్నించే గొంతుగా ప్రజల పక్షాన పోరాడిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధితోపాటు రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందినందుకు రాజగోపాల్ రెడ్డికి క్యాబినెట్లో అవకాశం కల్పించాలని అధిష్టానంకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనంత వీర స్వామి గౌడ్ , మాజీ సర్పంచులు తాటికొండ సంతోష సైదులు , పాలకూరి యాదయ్య , పిఏసిఎస్ డైరెక్టర్ మేకల మల్లయ్య , ధర్మయ్య , నరసింహ , స్వామి, గణేషు, నగేష్ , ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలోనే దేశాభివృద్ధి

నవతెలంగాణ-చండూరు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్ రావు అన్నారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చండూర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని 12 లోక్ సభ స్థానాల్లో గెలిపిస్తే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మోదీనే గ్యారెంటీ అని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, హామీలను అమలు చేయకపోతే ఎన్నికల తర్వాత నిప్పులపై నిలబెడతామంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత కొంత కాలంగా కాంగ్రెస్, పాలనలో నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిపోయిందని అన్నారు.జి ల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ అభివృద్ధిని గాలికి వదిలేసిరాజకీయ గుత్తాధిపత్యం కోసం ఆరాటపడుతున్నారనిఏద్దేవా చేశారు. నియోజకవర్గంలో డిగ్రీ కాలేజ్ భవనంలేదు, వంద పడకల ఆసుపత్రి, ఎస్ఎల్బీసి డిండిరిజర్వాయర్ జాడే లేదు, కులవృత్తులుకనుమరుగవుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదనికోమటిరెడ్డి బ్రదర్స్ పై ప్రశ్నల వర్షం కురిపించారు.చండూరు ఇత్తడి వస్తువుల తయారీకి పేరుగాంచినకార్మికులను ఆదుకోవడంలో గత ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. అంతకు ముందు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనభై రోజులు కావస్తున్నా ఆరు గ్యారంటీలను అమలు చేయలేక పోయిందన్నారు. గత ప్రభుత్వం పై శ్వేతపత్రాలతో కాలం గడుపుతున్నారని అన్నారు. పిన్నటి నరేందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సత్యం, చెరుకు లింగ స్వామి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటపల్లి వెంకటరమణారెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు , రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి , మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ,మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్,జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, పిన్నింటి నరేందర్ రెడ్డి, సత్యం పాల్గొన్నారు.

నకిరేకల్ లో 25న మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-నకిరేకల్

ఈ నెల 25న సుమారు 65 కంపెనీలతో పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ మేళా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 65 కంపెనీలకు సంబంధి ంచిన ఐదు వేల మందికి జాబ్ కల్పించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ 10 చొప్పున రెజ్యూమ్ లు తీసుకెళ్లాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ వెలుగులు

డిజిటల్ విద్యతో మెరుగుపడుతున్న విద్యాప్రమాణాలు

నవతెలంగాణ-పెద్దవూర



చాలామంది విద్యార్థులకు చదువంటే ఇష్టమే. కానీ అప్పుడప్పుడు కొద్దిమంది స్కూల్కు దుమ్మా కొడుతుంటారు. కారణం ఏమిటని తోటి విద్యార్థులు అడిగితే టీచర్లు చెప్పే పాఠాలు బోర్ కొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తుంటారు. ఇలాంటివాటిని అధిగమించేందుకు బ్లాక్ బోర్డు చదువులకు భిన్నంగా డిజిటల్ పాఠాలు రన్ అవుతున్నాయి. ఈ పాఠాలు బోర్ కొట్టవు. వినడానికి సులువుగా ఉంటుంది. స్పష్టంగా ఉంటుంది. పాఠం ఎప్పటికీ గుర్తుంటుంది. వీడియో క్లిప్పింగ్ల రూపంలో బోధన ఉండటంతో ఇంకొంచెం సేపు క్లాసు కొనసాగితే బాగుండుననే భావన విద్యార్థుల్లో ఉంటుంది. డిజిటల్ క్లాస్లో ఉంటే సినిమా హాల్లో ఉన్నట్టుగా ఉంటుంద'ంటున్నారు విద్యార్థులు. 45 నిమిషాలపాటు ఉపాధ్యాయుడు పాఠాన్ని బోధించిన అనంతరం విద్యార్థులతో నేరుగా డిస్కస్ చేసి డౌట్స్ను క్లారిఫై చేస్తారు. ఇదివరకు పాఠాలు పది నిమిషాలు వినగానే బోర్ కొట్టేవని, ఇప్పుడు ఇష్టంగా నేర్చుకుంటున్నామని చెబుతున్నారు విద్యార్థులు. పాఠశాలలో సమర్థవంతమైన బోధనతో విద్యార్థులకు స్మార్ట్ బోర్డ్ విద్యను అందుబాటులోకి వచ్చింది. మండలంలో డిజిటల్ విద్యతో పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పడుతూ బ్లాక్ బోర్డులు మరుగున పడనున్నాయి. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా మెరుగైన విద్యనందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యను ప్రవేశపెడుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా పెద్దవూర మండలం లోని పెద్దవూర, పెద్దగూడెం, చలకుర్తి, నాగార్జున సాగర్, పెద్దగూడెం వెల్మగూడెం, పులిచర్ల,గ్రామాల్లో ని జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 8,910 వ తరగతి విద్యార్థుల కు ఒక్కో పాఠశాల కు మూడు డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేశారు.



స్మార్ట్ బోర్డు పై విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు

ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు సంబంధిత ఉపాధ్యాయులు స్మార్ట్ బోర్డులపై డిజిటల్ తరగతులను బోధిస్తున్నారు. గతంలో బ్లాక్ బోర్డులపై సుద్దముక్కలతో రాస్తూ విద్యార్థులకు విశదీకరించడం వంటి పద్ధతులకు స్వస్తి పలికి స్మార్ట్ బోర్డులలో రికార్డు అయివున్న తరగతులను సులభంగా బోధించడంతో పాటు ఆయా బోర్డులపైనే రాసే వీలుండటంతో బ్లాక్ బోర్డులతో తరగతుల నిర్వహణ తగ్గిపోయింది. జిల్లాలో వున్న అన్ని పాఠశాలల్లో 9 మంది ట్రెనర్స్తో పాఠశాల ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు తర్ఫీదునిస్తూ డిజిటల్ విద్యను బలోపేతం చేస్తున్నారు.

ఎప్పటికప్పుడు రికార్డు

స్మార్ట్ బోర్డుల్లో ప్రీ ప్రైమరీ నుంచి పదో తరగతి వరకు రికార్డు అయి ఉంటాయి. వాటిని ఆయా తరగతుల ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించవచ్చు. బోర్డులపై ప్రత్యేక టూల్స్తో రాస్తూ విద్యార్థులకు మరింత సులువుగా బోధించవచ్చు. ఉపాధ్యాయులకు ఏమైనా సందేహాలుంటే ట్రైనర్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వెంటనే వాటిని నివృత్తి చేస్తారు.

-స్కూల్లో పాఠాలు మంచిగా అర్థమవుతున్నాయి స్టూడెంట్.. పదవ తరగతి.. బిందుశ్రీ,పెద్దగూడెం డిజిటల్ క్లాసులు వింటుంటే సినిమా హాల్లో వున్నట్లు గా వుంది. క్లాసులు బాగా అర్థం అవుతున్నాయి. వీడియో క్లిప్పింగుల రూపంలో బోధన ఉండడంతో ఇంకొంచెం సేపు పాఠాలు వినాలని పిస్తుంది.ఇంకొంచెం సేవు క్లాస్ ఉంటే బాగుండేది అనే భావన కలుగుతుంది.బోరు కొట్ట కుండా సులువుగా అర్థం అవుతున్నాయి.మంచి జీపిఏ సాధించవచ్చు అనే పట్టుదల కలుగుతుంది.

సామాజిక తనిఖీ ప్రజావేదికలో పలు సమస్యలు గుర్తింపు

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలో ఉపాధి హామీ పథకం 13 వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. డిసెంబర్ 2021 నుండి మార్చి 2023 వరకు మండల వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీలకు 661 పనులకు చెల్లించిన రూ.22866824 లు, సామాగ్రి ఖర్చుల కోసం చెల్లించిన రూ.12529229 లు, మొత్తం రూ.35396053లకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం వారు ఫిబ్రవరి 5 నుండి మండలంలోని 32 గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు చేసిన పనులను పరిశీలించి, వారికి చెల్లించిన వేతనాలను వారికి చేరాయా లేదా అని ఇంటింటికి వెళ్లి తెలుసుకొని ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజా వేదిక కార్యక్రమం ముందు ఉంచారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నాగిరెడ్డి ప్రిసైడింగ్ అధికారిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఆర్ పి లు ఆయా గ్రామాలలో వచ్చిన సమస్యలను సమావేశంలో చదివి వినిపించారు. ప్రధానంగా ఉపాధి హామీ సిబ్బంది కూలీలకు వేతన స్లిప్పులు ఇవ్వలేదని, సాంకేతిక సిబ్బంది వర్క్ ఫైల్స్ నిర్వహించలేదని, గ్రామాలలో మొక్కల నిర్వహణకు చెల్లించినటువంటి చెల్లింపులలో పని ప్రదేశంలో ఉన్న మొక్కల కంటే అదనంగా చెల్లింపులు చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ప్రతినెల మూడవ శుక్రవారం గ్రామాలలో కూలీలతో నిర్వహించవలసిన సమావేశము ఏ ఒక్క గ్రామపంచాయతీలో కూడా నిర్వహించలేదని తెలిపారు. ఈ సామాజిక తనిఖీ బృందానికి వారు తనిఖీ చేసిన 16 నెలల కాలంలో పంచాయతీరాజ్ శాఖ వారు చేసిన సుమారు కోటి 50 లక్షల పైచిలుక రూపాయల పనులకు చేసినటువంటి చెల్లింపులకు సంబంధించి ఏ ఒక్క పనికి సంబంధించిన రికార్డులు సామాజిక తనిఖీ బృందానికి ఇవ్వలేదని ఎస్ ఆర్ పి గంగరాజు తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ రాజ్ రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు పిడి నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్, ఎంపిడిఓ కే.శేషు కుమార్, మేరీ స్వర్ణ కుమారి, అంబుడ్స్ మెన్ మహ్మద్ గౌరీ, విజిలెన్స్ అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, ఏపిఓ ఇర్మియా, ఈసీ లు తుల్చా నాయక్, వివేక్ సాగర్, టెక్నికల్ అసిస్టెంట్ లు, పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ డి ఆర్ పి లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చరిత్ర మొత్తం గూండా రాజకీయాలు

ప్రజా పాలన ముసుగులో జర్నలిస్ట్ శంకర్ పై దాడిని ఖండించిన నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

నవతెలంగాణ-నల్గొండటౌన్



స్కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ప్రశ్నించి.. ప్రజలను చైతన్య పరుస్తున్నాడనే కక్షతో, ద్వేషంతో రగిలిపోతున్న కాంగ్రెస్ గూండాలు జర్నలిస్టు శంకరును హత్య చేయాలనే దుర్మార్గపు ఆలోచనతోనే దాడి చేసినట్టుగా కనిపిస్తుందని కంచర్ల భూపాల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జర్నలిస్ట్ శంకర్పై దాడి చేయడమే కాకుండా అతనిపైనే అక్రమ కేసు బనాయించడం సిగ్గుమాల చర్యని ఆయన మండిపడ్డారు. జర్నలిస్టు శంకర్ పై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని.. లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. గతంలో ఎంతో మంది నిజాలు తెలుసుకోకుండా కెసిఆర్ సర్కారుపై నిందలు మోపి అప్రతిష్ట పాలు చేసినా కూడా ఎవరిపైనా కూడా దాడి చేయలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ చరిత్ర మొత్తం కూడా గూండా రాజకీయాలు ..హత్యా రాజకీయాలు.. ఎమర్జెన్సీ రాజకీయాలేనని ఆయన ఎద్దేవా చేశారు.తెలంగాణ సమాజం మొత్తం జర్నలిస్టు శంకర్ పై దాడిని తీవ్రం ఖండిస్తుందని... కాంగ్రెస్కు చావు డప్పు మోగించాల్సిందేనని ఆయన పేర్కొన్నారు.సర్కార్ వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణ సమాజాన్ని చైతన్య పరుస్తున్న ప్రతి ఒక్కరికి కూడా టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అండగా ఉంటారని ఎవరూ కూడా అధైర్పడవద్దని ఆయన పిలుపు నిచ్చారు.

సమ్మక్కసారక్క జాతరలో భక్తుల కోలాహలం

నవతెలంగాణ-పెద్దవూర



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం నీమా నాయక్ తండా పంచాయతీ పరిధిలోని పొట్టిచెలిమ వద్ద వెలసిన గిరిజనుల ఆరాధ్య దైవాలుగా కొలుస్తున్న సమ్మక్క సారక్క జాతరకు శుక్రవారం భక్తుల కొలహలంగా మారింది. నియోజకవర్గంలో ప్రజలు విశేషంగా దర్శించే సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతర కొండాకోనా పరవశించేలా సంభరాలు జరుగనున్నాయి.నాగార్జున సాగర్ నియోజకవర్గానికి కకుంభమేళాగా పేరుగాంచిన ఈ జాతర ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుగుతుండడం తో నల్గొండ, గుంటూరు, పల్నాడు జిల్లాలనుంచి భక్తులు అధికసంఖ్యలో భక్తులు వస్తున్నారు. పవిత్రమైన కృష్ణానది ఒడ్డున పొట్టిచేలిమ వద్ద సమ్మక్క, సారక్క, నాగులమ్మ దేవతలకు ఘనంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు.భక్తులు వన దేవతలకు పసువు, కుంకుమ, లతో బెల్లం, బియ్యం సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించు కుంటున్నారు.శుక్రవారం ఆలయం వద్దు జాతరలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ జాతర ను ఆర్గనైజర్ గుంజా కృష్ణం రాజు, దేవాలయం అధ్యక్షులు నాగపురి లక్ష్మి రామస్వామి, బోర్డు ఆఫ్ ట్రస్ట్ నాగపురి వెంకట పతి,కమిటీ సభ్యులు వెంకట్ పతిరాజు, సాయి, సంభశివ, ప్రియ దర్శిని, విజయ, లహరి,నమిత,మహా లక్ష్మి వారి ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సావాలు జరుగుతున్నాయి.

మునుగోడు మొదటి స్థానంలో ఉంచాలన్నదే రాజగోపాల్ రెడ్డి లక్ష్యం

నవతెలంగాణ-మునుగోడు

రాష్ట్రంలోని నియోజకవర్గాలలో కంటే మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మొదటి స్థానంలో ఉంచాలన్నదే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యం అని డిసిసిబి డైరెక్టర్ , మునుగోడు పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . మండలంలోని కొరటికల్ గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో 10 లక్షల ఎన్ఆర్ జి ఎస్ నిధులు మంజూరు కావడంతో శుక్రవారం పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సిసి రోడ్ల నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మందుల బీరప్ప , కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి , మందుల స్వామి , మాజీ సర్పంచ్ అయితగోని బిక్షం , మురారి శెట్టి యాదయ్య గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దటి నివారణకు ప్రత్యేక చర్యలు

నవతెలంగాణ-హుజూర్నగర్రూరల్

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కృషిచేస్తున్నట్లు ఎంపీపీ గూడెపు శ్రీనివాసు తెలిపారు. శుక్రవారం హుజూర్నగర్ మండలం వేపలసింగారం గ్రామంలో మంచినీటి బోరును ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని మండల పరిషత్ నిధుల నుండి ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచినీటి బోరును ప్రారంభించినట్లు తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడిని అధిగమించేందుకు బోర్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలకు ఎల్లవేళ్లలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని అన్నారు. మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి సహాయ సహకారాలతో అనేక ప్రగతి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, ప్రత్యేక అధికారి కె. శ్రీనివాస్రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కుందూరు శ్రీనివాస్రెడ్డి, రెక్కల ఆదినారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ కలకొండ జయరాజు, చిన్నప్ప, పంచాయతీరాజ్, కార్యదర్శి గిరిజాకుమారి, నాగిరెడ్డి, శ్రీనివాసు పాల్గొన్నారు.

నేడే శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణోత్సవం

నవతెలంగాణ-అర్వపల్లి

అత్యంత సుందరంగా అలంకరించి ఆలయం శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక వార్షిక బ్రహ్మోత్సవాల్లో మార్చి 8 వరకు జరిగే ఉత్సవాలను పురస్కరించుకొని నేడు శనివారం రాత్రి స్వామివారి కల్యాణంలో భాగంగా అన్ని రకాల ఏర్పాట్లను ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.ఈ నెల 24 తేదీన స్వామి వారి ప్రత్యేక కల్యాణోత్సవం 26న స్వామి వారి రథోత్సవం 28 స్వామి వారి మహోత్సవం 5వ తేదీన స్వామి వారి పారువేట ఎన్నో తేదీ వరకు స్వామివారి ముగింపు ఉత్సవాలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో బ్లాక్ డే

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

మండల కేంద్రంలో అఖిల భారత రైతు- కూలీ సంఘం ఆధ్వర్యంలో సందర్భంగా మోడీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా అఖిల భారత రైతు- కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ...దేశ సంపదను, సహజ వనరులను,ఆస్తులను ఆదానీ, అంబానీలకు దోచిపెడుతున్న బీజేపీ మోడీ ప్రభుత్వం, ఆరుకాలం రెక్కలను ముక్కలు చేసి కష్టపడి పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించ లేదా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, బిటిసి జిల్లా కార్యదర్శి దేసోజు మధు, ఎస్ఎల్డీసీ సభ్యులు, పోరడ్ల దశరధ, పీ వై ఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, దేగల వెంకటకృష్ణయ్య, గుణగంటి శ్రీను, గడ్డం ఎల్లయ్య, ఎస్ కే.రహీం, గపార్ పాల్గొన్నారు.